Reg No 1118

విడివత్రిక అణాన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 11-2-1944 No. 263

చందా వివరాలు

(అడ్వాన్సు చందాలు)

సంవత్సర చందా	రు 9-12-0 —	అర్ధసంవత్సరం చందా	రు 5-0-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి -		ఆదివారం సంచికగాక —	
సంవత్సరానికి	రు 36-0-0	సంవత్సరానికి	రు 28-0-0
అర్ధసంవత్సరం	18-8-0	ఆరుమాసాలకు	14-8-0
నెలకు	3-4-0	నెలకు	2-8-0

ప్రభుత్వపక్షమునకు ప్రథమ పరాజయము

రాష్ట్రాలలో రక్షణనిబంధనల దుర్వినియోగ నిరసన

భారత శాసనసభలో విరామతీర్మానచర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:

దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఇండియారక్షణ నిబంధనలను ఇండియా గవర్నమెంటువారు అమలు పరచుచున్న పద్ధతిని గర్హించుచు కాజ్మీగారు ఢిల్లీ అసెంబ్లీసభలో ప్రతిపాదించిన అడ్జర్నమెంటు తీర్మానము నెగ్గినది. అనుకూలురు 43 మంది, ప్రతికూలురు 42 మంది మాత్రమే. ఈ అసెంబ్లీ సమావేశములో ఇదే మొదటివిజయము. రాష్ట్రాలలో ఇండియా డిఫెన్సురూల్సును వర్తింపజేసేపద్ధతి కేవలము చండశాసనంగా ఉన్నదని కాజ్మీగారు వివరించి చెప్పారు.

కొందరు ముద్దాయిల తరఫున న్యాయవాదులుగా ఉండి పనిచేయుచున్న పరిద్వాలాగారిని, పండిట్ జైజ్నాథ్‌గారిని కూడా ఇండియా డిఫెన్సురూల్సు ప్రకారం అరెస్టుచేయడము చూస్తే ఇండియా డిఫెన్సు రూల్సును ఎంత చండశాసనంగా అమలుపరచుచున్నారో ప్రత్యక్షనిదర్శనంగా కన్పించుచున్నదని కాజ్మీగారు అన్నారు. ఈ డిఫెన్సురూల్సు హైకోర్టులలోని న్యాయనిర్ణయావకాశములను కూడా స్తంభింపజేయుచున్నదని అలహాబాదు హైకోర్టుప్రధానన్యాయమూర్తిచెప్పిన వాక్యములను యీచర్చ సందర్భంలో కాజ్మీగారు ఉదాహరించిరి.

ఆంగ్లోయిండియను సభ్యులగు ఫ్రాంకు ఆంథోనీగారు పన్యసించుచు, ఈ విధంగా ఇండియా డిఫెన్సు రూల్సు అమలు జరుగుచుండుటవల్ల మేజస్ట్రేటు కోర్టులలో న్యాయనిర్ణయ సూత్రమును వక్రంగా అన్వయించి, అక్రమంగా వ్రయోగించుట మాత్రమేగాక ఆ ధర్మసూత్రములను అపహాస్యమొనర్చి నీతిబాహ్య దుర్వినియోగ మొనర్చుచున్నారని తీవ్రంగా దూషించిరి.

వోట్లు గైకొనినప్పుడు, కాంగ్రెసుపక్ష సభ్యులు, ముస్లింలీగు సభ్యులు, జాతీయపక్షసభ్యులు, స్వతంత్రపక్షసభ్యులు ఏకమై తీర్మానము నామోదించుచు వోట్ల నిచ్చిరి.

వోట్లు లెక్కింపబడి పర్యవసానము ప్రకటింపబడిన తోడనే, ప్రభుత్వ ప్రతికూలపక్ష సభ్యుల హర్షధ్వనులు హెచ్చెను. ప్రభుత్వ సభ్యులు నుద్దేశించి "రాజీనామా ఇవ్వండి"అని సభలో కేకలువేసిరి.

చర్చ వివరములు

తీర్మానమును ప్రతిపాదించుటకై అధ్యక్షుడు అనుమతి నొసంగుటకు పూర్వము హోంమెంబరు ఉపన్యసించుచు ఇట్లు చెప్పెను. ఈ వ్యవహార సందర్భములో ఉదాహరింపబడిన కేసులు కేవలము రాష్ట్రీయ ప్రభుత్వములకు సంబంధించిన విషయములేగాని, ఇండియా గవర్నమెంటుకు సంబంధించిన విషయములు కావు. ఇండియా డిఫెన్సు రూల్సు ఆయా ప్రాంతాలలోని అధికారులు అనేకవిధాలుగా వర్తింపజేస్తే, అది ఇండియా గవర్నమెంటు నిర్వర్తించిన వ్యవహారవిషయము కాజాలదు. దేశరక్షణ నిబంధనల సంకల్ప ప్రయోజన విషయం కొత్తగా చర్చించవలసిన అంశము కాదు.

అధ్యక్షుడు:—దేశరక్షణ నిబంధనలను ఏవిధంగా వర్తింపజేయవలెనో ఆ విషయమై ఇండియా గవర్నమెంటువారు కొన్ని సూచనలను చేస్తూ ఉంటారా?

హోంమెంబరు:—కొన్ని అధికారములు న్యాయశాసనానుసారము కల్పింపబడినప్పుడు వాటిని రాష్ట్రీయ ప్రభుత్వాధికారులు సమ న్యాయబుద్ధికి యుక్తమని తోచిన రీతిగా వాటిని అమలుపరచవలసినవారైయున్నారు. ఇండియాప్రభుత్వ చట్టములోని 126 (ఏ) సెక్షనుకు సంబంధించిన వ్యవహారములలో మాత్రమే రాష్ట్రీయప్రభుత్వములకు ఇండియా గవర్నమెంటువారు సలహాలను సూచిస్తూఉండుటకు అవకాశము కలదు. ఆవిధంగా నైనప్పటికీ, అన్ని రాష్ట్రాలలోను ఒక సర్వ సామాన్యపద్ధతిని అనుసరింపజేయుట అవసరమైనప్పుడే అట్టి సలహాలు ఇవ్వడం సంభవిస్తుంది. ఈ తీర్మానంలో ప్రధాన న్యాయ మూర్తి యొక్క వాక్యమొకటి ఉదాహరింపబడినది: ఆయా కేసులను గురించిన ప్రత్యేకాభిప్రాయమును ఆ వాక్యములలో ప్రధాన న్యాయమూర్తి సూచించియుండలేదు. ఇటువంటి కేసులను విచారణచేయుటలో హైకోర్టువారి న్యాయ విచారణావకాశము ఇండియాడిఫెన్సు నిబంధనలవల్ల చాలా సంకుచిత మగుచున్నదనెడి బాహుళ్యమైన వ్యాఖ్యానం ఆ ప్రధాన న్యాయమూర్తి చేసాడు.

కాజ్మీగారు:—సుప్రసిద్ధ న్యాయవాది యగు పండిట్ జైజ్నాథ్‌గారు అనారోగ్యంగా ఉండగా ఆయనను అరెస్టుచేసి నిర్బంధంలో ఉంచారని అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పష్టంగా ప్రత్యేకించి అన్నాడు. అంతేకాకుండా ఆయన విషయమై ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ మరొక వాక్యంకూడా అన్నాడు. "ఇండియా డిఫెన్సురూల్సును నేను శ్రద్ధగా పరిశీలించాను. ఆ రూల్సును వర్తింపజేసిన సందర్భంలో న్యాయవిచారణ చేయుటకు నాకు అధికారంలేదని గ్రహించాను. కాని, చాలాకేసులలో ముద్దాయిలతరఫున పండిట్ జైజ్నాథ్‌గారు న్యాయవాదిగా పనిచేయుచున్నారనే ప్రత్యేక కారణంచేత, ఈ న్యాయవాదిని చెరసాలలో బంధించినదమే ఉత్తమమని పోలీసువారు భావించారు" అని ప్రధాన న్యాయమూర్తిగారు స్పష్టంగా అన్నారు.

అంతట కాజ్మీగారి తీర్మానం సక్రమంగానే ఉన్నదనిన్నీ, తీర్మాన ప్రతి పాదన

2 వ పేజీ చూడుడు

సమాన ప్రతిపత్తిమీదనైతే ఇండియా మిత్రరాజ్యపక్షాన యుద్ధం చేస్తుంది

నిర్బంధసైనికసేవా శాసనముపై లండన్‌లోని స్వరాజ్యకమిటీ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 9:

ఈ యుద్ధమునందు పాల్గొనుటకు భారతీయులకు గల అభ్యంతరములు మత సంబంధమైనవి కావు. భారతీయులందరూ కూడా పసిఫిస్టు (యుద్ధవ్యతిరేక) స్థితిని అంగీకరింపరు. స్వాతంత్ర్యసాధనకై జరుగు సమరమునం దాసక్తిని వారు జాతీయ కాంగ్రెస్‌ద్వారా ప్రకటించియేయుండిరి. స్వతంత్ర భారతదేశం, ఇతర మిత్రరాజ్యముల మధ్య సైనిక ఒడంబడిక కుదుర్చుకునే పద్ధతిమీద భారతీయులందరు ఫాసిజమును సమూలముగ నాశనమొనర్చుటకు జరుగు యుద్ధములోని కురుకుటకు సంసిద్ధులుగ నున్నారు.

అని భారతీయులకు నిర్బంధసైనిక సేవను విమర్శించుచూ నేడు గావించిన ప్రకటనయందు లండన్ స్వరాజ్య భవనం స్థాయి సలహాసంఘములవారు తెలిపినారు జాతీయసేవా చట్టమునుండి భారతీయుల మినహాయింపవలయునని ఈ ప్రకటనబ్రిటిష్ ప్రభుత్వమును కోరుచున్నది.

సైన్యమునందు జేరవలసిందని కోరుతూ గావించిన ఉత్తరువును నిరాకరించినందుకు సురేష్‌వైద్యాగారిపై తేబడిన అభియోగమును పురస్కరించుకొని ఈ కమిటీవారీ ప్రకటనను గావించిరి.

కార్మిక జాతీయసేవాశాఖకు భారతీయుల సైనికసేవకు 'నిర్బంధింప' అధికారమున్నప్పటికినీ భారతీయుల స్వాతంత్ర్య కోరికను బ్రిటిషు ప్రభుత్వం పదే పదే నిరాకరించుచున్నందున ఆత్మగౌరవంగల భారతీయుడు ఎవ్వడూ కూడా ఈ "నిర్బంధపుటుత్తరువులు" నైతికంగా తమను బంధించుచున్నవని అంగీకరింపడు అని కమిటీ ప్రకటన స్పష్టపరచుచున్నది. (రాయిటరు)

యుద్ధతీవ్రత ముందున్నది

బ్రిటిష్ సేనాధిపతి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 9:—

ఈ జేశంలో చాలామంది అప్పుడే యుద్ధంలో గెలుపొందామని అనుకుంటున్నారనీ అంతిమవిజయాన్నిగురించి సందేహం ఏమీ లేక పోయినప్పటికీ యుద్ధం ముందుముందు తీవ్రతజెంది మిత్రమండలికి అప్పుడప్పుడు కొన్నిఅపజయములు కలుగవచ్చునని బ్రిటిష్ యుద్ధకార్యాలయ ఉపాధ్యక్షుడయిన జనరల్ నైగారు తెలిపారు.

ఆస్ట్రేలియన్ ప్రధాని అభిప్రాయం

కేన్‌బర్రా, ఫిబ్రవరి 9:—

యూరోపు యుద్ధతీవ్రత ఈ సంవత్సరం పరిణామానికి వస్తుందని ఆస్ట్రేలియన్ ప్రధాని జాన్‌కర్టిన్‌గారు శాసనసభలో ప్రకటించారు.

చైనాలో సైనికకేంద్రాలు అవసరము

అడ్మిరలు నిమిట్జు ప్రకటన

పెరలుహార్బరు, ఫిబ్రవరి 9:—

పసిఫికు రంగంలో అమెరికా నౌకాదళాధికారి అడ్మిరలు నిమిట్జుగారు నేటిదినం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు జపానును ఓడగొట్టుటకై చైనాలో సైనికకేంద్రాల నేర్పరచుకొనుట అవసరమనియు, ఇక తన సేనలు ఈపనికి పూనుకొనగలవనియు ప్రకటించిరి. మంచూరియా చైనాలనుండి జపానుకు ఆహారము, ఇనుము, యుద్ధము సాగించుట కుపయోగపడు ఇతర సామగ్రి సప్లయి అగుచున్నదనియు, ఈ సప్లయిలు జరుపుచున్నంతకాలము జపానును ఓడగొట్టుట కష్టమనియు ఈ కారణమువల్ల చైనాలో కేంద్రముల నేర్పరచుకొనినగాని శత్రువును పూర్తిగ ఓడింపజాలమనియు నిమిట్జుగారు అభిప్రాయం తెలిపిరి.

ఆరకాన్‌రంగంలో జపానుదళాల ఉద్ధృతం

హుకాంగ్ లోయలో మిత్రబల విజయము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:—

హుకాంగ్‌లోయలో పైఫాగా అనే ప్రదేశానికి నైరృతిన నైనాదళములు జపాను దళములను మొన్న చుట్టుముట్టి వేసినవి. టూనైనదిపద్ద నిరోధం సాగిస్తూ వుండిన రెండు శత్రుదళములను మిత్రబలములు పశ్చాద్భంగా తుడిచిపేసినవి. టూనైనది ఉత్తరపు ఒడ్డున శత్రునిశ్శేషమై పోయింది. దక్షిణపు ఒడ్డున జరిగిన కొన్ని సంఘర్షణలు ఫలితంగా చాలమంది శత్రుసైనికులు గాయపడిరి. కొంతమంది ఖైదీలుగా చిక్కిరి.

ఆరకాన్ రంగంలో న్యాయోద్యోగ్ కనుమపైపుగా జపాను దళములు దెబ్బతీస్తూనే వున్నవి. కనుమకు పడమట సంఘర్షణ బాగా తీవ్రంగా జరిగింది. ఒక శత్రు సప్లయిదారాన్ని మిత్రబలములు వశపరచుకున్నవి.

సీనోబిన్ ప్రాంతంలో మిత్రబల స్థావరములపై దాడి సాగింది. వచ్చిన శత్రుదళములు తరిమివేయబడినవి.

బుధడాంగ్‌వద్ద మిత్రవిజయం

బుధడాంగ్‌కు ఈశాన్యాన మిత్రరాజ్య బలములు ఒక పట్టను వశపరచుకున్నవి. శత్రుసైనికులను చాలమందిని సంఘర్షణలో గాయపరచినవి.

శత్రు రహదారిమార్గాలపై బర్మాలోని ఇతర శత్రుస్థావరాలపై నిత్యవిధి ననుసరించి మిత్రరాజ్య విమానాలు విధ్వంసక చర్యలు జరిపినవి. 60 శత్రునావలు చెరగొట్టబడినవి; అనేకం మునిగినవి. చాల శత్రుధ్వంసములు దెబ్బతిన్నవి. అనేక లక్ష్యములలో పెద్ద పేలుడులు లేగినవి.

మాండ్వవద్ద శత్రువిమానములు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:—

జపాను ఫైటరు విమానసంఘం మాండ్వవద్ద కనుపడగా ఆర్. ఎ. ఎఫ్. ఫైటరులు వాటిని అడ్డగించినవి. 3 శత్రువిమానములు నాశనమైనవి. మరో 3 పడిపోయి యుంటాయని 12 దెబ్బతిని యుంటాయని అనుకొంటున్నారు. శేషిస్తున్న కాల్చివేయ మరొకటి పడిపోయినది. మిత్రవిమానం ఒకటి కనపడలేదు.

జపాను విమానోత్పత్తి

వాషింగటను, ఫిబ్రవరి 9:

జపాను ఫాక్టరీలలో మొత్తంమీద నెల ఒకటింటికి 1200 విమానాలు ఉత్పత్తి చేయబడుచున్నవనియు, జర్మనులవలెనే జపానువారు కూడ సంరక్షణ కార్యములకు కంటె యోగపడు విమానాలను అధికంగ తయారుచేయుచున్నారనియు ఇచ్చటి అధికారవర్గములకు వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది. ఇటీవల వివిధ రంగాలలో జపానుకు కలిగిన విమానసష్టం అధికంగవున్నా ఈ ఎక్కువ ఉత్పత్తివల్లనే జపాను ఆనష్టాలను భర్తీ చేసికొన గలిగినది.

ఫిబ్రవరి 8:— తాడేపల్లిగూడెంలో గత నెల రోజులలోనూ ఆరు అగ్నిప్రమాదములు సంభవించినవి. సుమారు 4000 రూపాయలు ఆస్తినష్టం కలిగింది.

రష్యాలోని నాజీసేనకు హిట్లర్ ఉత్తరువులు

ఎంత నష్టమైనా భరించి నికోపోల్‌ను రక్షించాలి

పారిపోవుటకు మాన్‌స్టీన్ సేనాని మార్గాన్వేషణ

మాస్కో, ఫిబ్రవరి 9:—

డనిపరోడ్కు ప్రాంతాన జెనరలు మాన్‌స్టీనుగారి సేనలో కొంతభాగం అన్నివైపుల మట్టడింపబడియున్నది. ఈ సైనిక దళముల విధ్వంసనకై నాలుగువైపులనుండి ఒత్తిడి అధికముచేయుచు సోవియట్లు ఉత్తరమున 25 మైళ్ళదూరములోనున్న గొరొడిష్ నగరాన్ని కబ్జాచేసి స్వాధీనపరచుకొనిరి. దిగ్బంధనమునందున్న సేనను సంరక్షింప జెనరలు మాన్‌స్టీనుగారు ప్రయత్నించుచున్నారనియు, కడచిన 24 గంటలలో డనిపరోడ్కు ప్రాంతాన కొన్ని తిరుగుదాడులు జరుపబడెననియు కాని అవన్నియు నిష్ఫలమైనవనియు ప్రకటింపబడినది. వెంటనే సహాయము పంపవలెనని దిగ్బంధమునందున్న సేనలు జెనరల్ మాన్‌స్టీనుగారికి రేడియోద్వారా ఆర్తసందేశాలు పంపుచున్నారు.

నికోపోలు ప్రాంతాన పశ్చిమమునగల వాయవ్యమునగల రష్యనుసేనలు పురోగమనం సాగిస్తున్నవనియు చక్లోపో, పొక్రోస్కోయి అను రెండు ముఖ్య రైల్వేనగరాలను స్వాధీనపరచుకొనినవనియు అధికార ప్రకటన గావింపబడినది.

నిన్నటిదినం వివిధరంగాలలో జరిగిన యుద్ధములందు శత్రువులటాంకులు 90, విమానాలు 19 ధ్వంసము చేయబడినవి.

నికోపోలుపతనం—జర్మనుసేనల దుస్థితి

నికోపోలునగరం రష్యనుల వశమగుటవల్ల యుక్రేనులో జర్మనులు గావించుకొనిన సంరక్షణపు లేర్పాటు లన్నియు విచ్ఛిన్నమైనవనియు, దక్షిణరంగంపరిస్థితులు స్వరూపము పూర్తిగ మారిపోయినట్లు పరిగణింప వచ్చునవనియు సైనికవ్యవహారాలలో నిపుణుడగు రష్యాసేనాని కలనలు అకీమోవుగారు అభిప్రాయం తెలుపుచున్నారు. కడచిన 10 దినములలో 29 జర్మనుసైనిక డివిజనులు విచ్ఛిన్నమైనవి. నికోపోలు పై రష్యాసేనలు దాడి ప్రారంభించిన ప్రథమ దశలో నూడుటాంకు డివిజనులు, నాలుగు సైనిక డివిజనులు అత్యధికమగు నష్టముతో చెదరగొట్టబడినవి. నికోపోలుయుద్ధం రెండవదశలో మరి 5 డివిజనులు నామరూపములు లేక నశించినవి. నికోపోలు పతనం సందర్భమున 7 జర్మను డివిజనులు ధ్వంసమైనవి. దక్షిణమున రష్యనుసేనలు నికోపోలును స్వాధీనపరచుకొని ఖర్సను నికోలేవు నగరముల నైపునకు నడచుచున్నవి.

హిట్లరు ఉత్తరువు

ఎంత నష్టమైనను సరే నికోపోలు నగరం రష్యనుల వశము కాకుండునట్లు సంరక్షింపవలెనని హిట్లరు ప్రత్యేకంగ ఉత్తరువులు పంపినట్లు ఖైదీలుగ పట్టబడిన జర్మను సైనికుల ద్వారా తెలియవచ్చినది. తూర్పు రంగంలో పెక్కు ప్రదేశాలలో జరుగుచున్న యుద్ధముల పరిణామం నికోపోలు సంరక్షణపై ఆధారపడియుండునని హిట్లరు తన ఉత్తరువులో విశదపరచెను.

రాజీకి షరతులు

ముసాయిదా లండన్‌లో తయారగుచున్నది

ప్రత్యేకలేఖరికి

లండన్, ఫిబ్రవరి 9: జర్మనీ శరణాగత మగుటకు విధింపవలసిన షరతులముసాయిదా లండన్‌లోని యూరోపియన్ సలహాసంఘమునకు పరిశీలనార్థము పంపబడినదను వార్తల కిప్పుడు అధికారబలము చేకూరినది. అమెరికా రాజ్యాంగ కార్యదర్శి కార్డెల్‌హుల్, అమెరికన్ రాజ్యాంగశాఖ మిత్రమండలి జర్మనీ కంపవలసిన షరతులగురించి ఆలోచించుచున్నదని సూచించిరి.

అమెరికన్‌పత్రిక "పి.ఎమ్" ఈ విషయమై ఇలా వ్రాసినది: "జర్మనీ కంపవలసిన అమెరికన్ షరతుల ముసాయిదా యూరపియన్‌సలహా సంఘమునకు పంపబడినది. బ్రిటన్ ఇదివరకే తనషరతుల ముసాయిదాను పంపినది. త్వరలోనే రష్యన్ చిత్తుప్రతి రావచ్చునని సంఘము వారు తలంచుచున్నారు.

ఈ ముసాయిదాలోని విషయము లింకను రహస్యముగనె యుంచబడినవి. ఐనను, జర్మన్ యుద్ధయంత్రమును పూర్తిగ ధ్వంసము చేయవలెనను పెద్ద రాజ్యముల తీర్మానము వీటియందు ప్రతిఫలించుచున్నది. యుద్ధ విరామము, శాంతి షరతుల గురించి అనేక వాదోపవాదము లుండుటం జేసి యూరపియన్ సలహా సంఘము పూర్తి ప్లానులను తయారుచేయుటకు చాలా కాలము పట్టవచ్చును."

అంజియోపై జర్మనుల పిరంగిదెబ్బలు

కస్సినోవీధులలో జర్మన్ల మొండిపోరు

పంచమసైన్యరంగంలో మిత్రపురోగమనం

లండను, ఫిబ్రవరి 9:

శత్రు ఫిరంగి సంధ్ల వర్షంలోనే, జపాన్, బ్రిటిష్, అమెరికన్ దండయాత్రా దళములు ఆంజియో 'సంతెనస్థావరం' వద్ద గట్టిగా చర్యలు సాగించి తమ స్థానములను పటిలం జేసుకున్నవని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి (ఉత్తరాఫ్రికా) తెలియజేస్తున్నాడు. కస్సినో నగరంలో చాలభాగం ఇప్పటికే జర్మనుల వశమైవున్నది. అమెరికను ఫిరంగులు ప్రచండంగా అగ్నివర్షం కురిపిస్తున్నవి. అమెరికన్‌దళములు కొంతమేరం ముందుకు నెట్టుకపోయినవి.

జర్మనుల 'అగ్నేయాస్త్ర' ప్రయోగం

ఓర్సోనా తీరంలో 60 మంది జర్మను సైనికులు మరొక ఒకటి అగ్నేయాస్త్రాలను (ఫ్లేమ్ త్రోయర్సు) మిత్రబలములపై విసరడానికి వచ్చినవి. పొదలమాటున దాగివుండి ఇది కనిపెట్టి అష్టమసైన్యదళములు శత్రుదళాన్ని చుట్టుముట్టి 14 మందిని చంపి; 6 మందిని ఖైదీలుగా పట్టుకవచ్చినవి. శత్రువు తాళాలని తక్కినవారు తక్షణం అస్త్రసన్యాసంచేసి పలాయనం చిత్తగించిరి. జర్మనులు మిత్రబలతీర స్థావరంపై అమితంగా ఫిరంగి సంధ్లను ప్రేలుస్తున్నట్లు మిత్రయుద్ధ కార్యాలయం అందుకున్న వార్తలవల్ల తెలుస్తున్నది. జర్మను విమానములు చాలక్రిందుగావచ్చి బాంబులువేసి వెళ్లినతాని ఫలితంగా మిత్రబలముల ఆసుపత్రిలో గాయపడిన లేక మరణించినవారిసంఖ్య 80 వుంటుంది.

శత్రువిమానాశ్రయాలపై దాడి

విటెర్బో, టార్క్వినాజ్‌లలోని శత్రువిమానాశ్రయాలపై పెరోనా, సిరోనా ప్రాంతాలలోని రైల్వే స్థావరములపై సిసిలీలోని శత్రుసైన్య నివేశములపై మిత్రరాజ్య విమానములు నిన్న దాడిజరిపినవని మధ్యధరామిత్ర యుద్ధకార్యాలయం తెలియజేస్తున్నది- డాల్మేటియను కోస్తాలోని శత్రుస్థావరాలపై బాంబులు విసరబడినవి. అడ్డువచ్చిన శత్రువిమానములను డీకొని, మిత్రవిమానాలు అయిదింటిని కూల్చినవి.

జర్మనుల మొండిపోరు

పురవీధులలో కస్సినోనట్ట పైభాగాన కెన్సలింగ్ జర్మనుదళములు బహు మొండిగా పోరాడు చున్నవి. ఇంతతీవ్రంగా, ఇంతపట్టుదలతో ఇటలీరంగంలో ఎక్కడా జర్మనులు నిరోధించ లేదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు-

ఎదురుదాడులలో వినియోగార్థం సిసిలీలో మార్షల్ కెసలింగ్ దాచివుంచిన జర్మనుటాంకులు మిత్రరాజ్య బాంబర్ విమానాల దాడుల విధ్వంసక చర్యలకు లోనైనవి.

మార్షల్ టీపుల చేరువలో మిత్రబలములకు అనుకూల స్థితి

లండన్, ఫిబ్రవరి 9:—

పసిఫిక్‌లో అతి ముఖ్యమైన మార్షల్ టీపులు చేరువలో, క్వాజెలీన్ ఆక్రమణ మూలాన, అమెరికన్ బలములపై 80 టీపులు 60 మైళ్ల నిడివిన లక్ష్యసహితవలె తెలుస్తున్నది. క్వాజెలీన్ ఆక్రమణకొండసర్వం ఎనిమిది రోజులలో ముగిసింది.

నైరృతి పసిఫిక్‌లోని శత్రుస్థావరములపై యథావిధిగా మిత్రరాజ్య విమానములు దాడి జరిపినవి. అనేక లక్ష్యములందు మంటలు లేగినవి.

రష్యాలో నాజీసేనకు పరాజయం

ఇవానోవో నగరం స్వాధీనం

మాస్కో, ఫిబ్రవరి 9:—

ఇవానోవో నగరం రష్యనుల వశమగుటతో నాజీసేనలు ఉక్రేనులో పడిన దెబ్బ మరింత తీవ్రమైనది. ఇవానోవో నగరం మాస్కోకు 250 మైళ్ళదూరములోనున్నది. ఇవానోవో నగరాన్ని రష్యనులు స్వాధీనపరచుకొనిరి. దిగ్బంధనమునందున్న సేనను సంరక్షింప జెనరలు మాన్‌స్టీనుగారు ప్రయత్నించుచున్నారనియు, కడచిన 24 గంటలలో డనిపరోడ్కు ప్రాంతాన కొన్ని తిరుగుదాడులు జరుపబడెననియు కాని అవన్నియు నిష్ఫలమైనవనియు ప్రకటింపబడినది. వెంటనే సహాయము పంపవలెనని దిగ్బంధమునందున్న సేనలు జెనరల్ మాన్‌స్టీనుగారికి రేడియోద్వారా ఆర్తసందేశాలు పంపుచున్నారు.

నికోపోలు ప్రాంతాన పశ్చిమమునగల వాయవ్యమునగల రష్యనుసేనలు పురోగమనం సాగిస్తున్నవనియు చక్లోపో, పొక్రోస్కోయి అను రెండు ముఖ్య రైల్వేనగరాలను స్వాధీనపరచుకొనినవనియు అధికార ప్రకటన గావింపబడినది.

నిన్నటిదినం వివిధరంగాలలో జరిగిన యుద్ధములందు శత్రువులటాంకులు 90, విమానాలు 19 ధ్వంసము చేయబడినవి.

నికోపోలుపతనం—జర్మనుసేనల దుస్థితి

నికోపోలునగరం రష్యనుల వశమగుటవల్ల యుక్రేనులో జర్మనులు గావించుకొనిన సంరక్షణపు లేర్పాటు లన్నియు విచ్ఛిన్నమైనవనియు, దక్షిణరంగంపరిస్థితులు స్వరూపము పూర్తిగ మారిపోయినట్లు పరిగణింప వచ్చునవనియు సైనికవ్యవహారాలలో నిపుణుడగు రష్యాసేనాని కలనలు అకీమోవుగారు అభిప్రాయం తెలుపుచున్నారు. కడచిన 10 దినములలో 29 జర్మనుసైనిక డివిజనులు విచ్ఛిన్నమైనవి. నికోపోలు పై రష్యాసేనలు దాడి ప్రారంభించిన ప్రథమ దశలో నూడుటాంకు డివిజనులు, నాలుగు సైనిక డివిజనులు అత్యధికమగు నష్టముతో చెదరగొట్టబడినవి. నికోపోలుయుద్ధం రెండవదశలో మరి 5 డివిజనులు నామరూపములు లేక నశించినవి. నికోపోలు పతనం సందర్భమున 7 జర్మను డివిజనులు ధ్వంసమైనవి. దక్షిణమున రష్యనుసేనలు నికోపోలును స్వాధీనపరచుకొని ఖర్సను నికోలేవు నగరముల నైపునకు నడచుచున్నవి.

హిట్లరు ఉత్తరువు

ఎంత నష్టమైనను సరే నికోపోలు నగరం రష్యనుల వశము కాకుండునట్లు సంరక్షింపవలెనని హిట్లరు ప్రత్యేకంగ ఉత్తరువులు పంపినట్లు ఖైదీలుగ పట్టబడిన జర్మను సైనికుల ద్వారా తెలియవచ్చినది. తూర్పు రంగంలో పెక్కు ప్రదేశాలలో జరుగుచున్న యుద్ధముల పరిణామం నికోపోలు సంరక్షణపై ఆధారపడియుండునని హిట్లరు తన ఉత్తరువులో విశదపరచెను.

బాల్టిక్‌రంగంలో సోవియట్ దాడి

లూగాకు పదిమైళ్లలో రష్యన్ సేన

మాస్కో, ఫిబ్రవరి 9:—

లూగా నగరానికి 10 మైళ్ల దూరములోనున్న ఆరెజెడ్ నదిని రష్యాసేనలు దాటినట్లు అధికార ప్రకటన గావింపబడినది. (లూగానగరం లెనిన్‌గ్రాడుకు దక్షిణంగ 70 మైళ్ల దూరములోనున్న ఒక ప్రధాన రైల్వే జంక్షను) ఆరెజెడ్ నదిసాదుసున రష్యనులు స్థావరముల నేర్పరచుకొనుచున్నారు. ఈనదికి దక్షిణపు ఒడ్డున లూగాకు 18 మైళ్లు ఈశాన్యంగ వున్న ఆరెజెడ్ నగరము కూడ రష్యనుల వశమైనది. నదికి ఉత్తరపుదిక్కున పెటుషీనా, గారా ప్రాంతాలలో ప్రస్తుతం రష్యాసేనలున్నవి. ఆరంగంలో రష్యాసేనలు 300 పైగ జనావాసములను స్వాధీనపరచుకొనిరి. ఆరెజెడ్ పతనముతోపాటు శత్రువుల యుద్ధసామగ్రి అధికంగ రష్యనుల వశమైనదనియు, 1200 మంది శత్రుసైనికులు మరణించినదనియు ప్రకటింపబడినది.

లండన్, ఫిబ్రవరి 9:—

సుల్తాన్ కెంట్రులు రేయులు నుంచి బాంబాపు దడను మరింత కాంగ్రెసు డిటెక్టివ్యాలు వదలి వేయుచున్నారు. వారందరినీ వారి గ్రామాల్లో ఎంటర్న్ చేశారు.

నోటీసులు

అనంతపురం జిల్లాజడ్జి కోర్టులో
O. P. 4/1944
విచారణదారు:—అక్కమ్మ.
రెస్పాండెంటు:—తిమ్మారెడ్డి.

కల్యాణదుర్గం తాలూకా గరుడాపురం మజరా యర్రంపల్లి బలికొండా రెడ్డి ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీలో పొందిన పాలసీ 24099 బాపతు 1000 రూపాయలకు సక్సెషన్ సర్టిఫికేటుకు అతనిభార్య అక్కమ్మ, అర్జీ పెట్టినది. 21-2-44 తేదీలు సదరు అర్జీ విచారించబడును.

అనంతపురం 31-1-44 } మటం నారాయణాచార్లు బి. ఏ. బి. యల్. విచారణదారు తరఫు వకీలు.

చిత్తూరుజిల్లా జడ్జి కోర్టులో
O. P. No. 3 of 1944.
మనువుదారు:—తిమ్మారెడ్డి.
రెస్పాండెంట్లు:—రామిరెడ్డి వగైరాలు, (1) వెంకటమునిరెడ్డి, (2) వెంకటరెడ్డి, (3) మునెమ్మ - మైనర్లు.

పైనెంబరులో పైకనిన మైనర్లకును, వార్లకు సంబంధించిన స్థావరజంగమ సొత్తులకున్ను, తనను గార్డియనుగా నియమింపవలెనని మనువుదారు తిమ్మిరెడ్డి మనువు దాఖల్ చేసియున్నందున, సదరు మనువు 23-2-44 తేదీకి విచారణ వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణలున్నవారు ఆదినము హాజరై ఆక్షేపణను చెప్పవోవచ్చును. లేనంటల పరోక్షములో నిర్ణయించబడును.

చిత్తూరు 8-2-44 } ఇ. చంగల్రావు, మనువుదారు అడ్వొకేటు

మద్రాసు కార్పొరేషన్, మద్రాసు.

1936 ఆక్టు 10 క్రింద సవరణ చేయబడిన మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టు 4 ఆఫ్ 1919 సెక్షన్ 98-ఏ (2) ప్రకారము 1-4-1944 లగాయతు మద్రాసు సిటీలో స్థిరాస్తులయొక్క కొన్ని ట్రాన్సుఫరులపై డ్యూటీ విధించుటను గూర్చిన నోటీసు

ప్రజలకు తెలియగలందులకు యిందు మూలమున తెలియపరచున దేమనగా, మద్రాసుసిటీలో ఆస్తుల కొన్ని ట్రాన్సుఫరులపై, అనగా స్థిరాస్థివిక్రయముయొక్క గాని, దానముయొక్క గాని, స్వాధీనపత్రాకట్టుయొక్క గాని, పత్రములపైన, మద్రాసుసిటీ మునిసిపల్ ఆక్టు సెక్షన్ 98 (హెచ్) మరియు 185 క్రింద, అడిషనల్ స్టాంపుడ్యూటీమూలమును, పత్రములో నుదహరింపబడినట్టి ప్రతిఫలము బట్టిగాని, ఆస్థివిలువను బట్టిగాని, తాకట్టువల్ల పొందిన మొత్తమును బట్టిగాని, విధింపబడు డ్యూటీ రేటు 1½% నుండి 2% కు హెచ్చించుటకు, మద్రాసు కార్పొరేషన్ కౌన్సిలువారు, 1944 జనవరి 11 వ తేదీగలవారి ప్రొసీడింగ్సులో తీర్మానించియున్నారు.

కాబట్టి, 1936 ఆక్టు 10 వల్ల సవరింపబడిన మద్రాసుసిటీ మునిసిపల్ ఆక్టు 1919 సెక్షన్ 185 ప్రకారము ఆస్థి ట్రాన్సుఫరులపైన విధింపబడు డ్యూటీ 2% అయియుండును. హెచ్చింపబడిన యీరేటు 1944 ఏప్రిల్ 1 వ తేదీలగాయతు తిరిగి మార్పు చేయబడువరకు అమలులో నుండును.

మద్రాసు కార్పొరేషన్ రెవిన్యూఆఫీసరు మద్రాసు 28-1-44 } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

రెండవ నోటీసు

పాలకొల్లు మునిసిపల్ సరిహద్దులలోని నరసాపురం కాలువ రోడ్డు 5 ఫర్లాంగులు బొగ్గు సిమెంటు కాంక్రీటు చేయుటకు సీలుచేసిన టెండర్లు తి 14-2-1944 తేదీ మధ్యాహ్నం 4 గంటలువరకు కమీషనరుగారిచే తీసుకొనబడును.

యెస్టిమేటు మొత్తము రు 31300/-లు టెండరు షరతుల ప్రకారం సిమెంటు డిపార్టుమెంటుద్వారా సప్లయి చేయబడును. టెండరుఫారములు స్పెసిఫికేషన్‌లు వగైరాలు మునిసిపల్ ట్రెజరీలో రు 2/-లు జరుగుకట్టిన మీదట సప్లయి చేయబడును. యితర విషయములు ఆఫీసు పనిచేయు రోజులలో మునిసిపల్ యింజనీరుగారి వద్దనుండి తెలుసుకొనవచ్చును.

మున్సిపల్ ఆఫీస్ పాలకొల్లు 7-2-1944 } టి. సత్యనారాయణ కమీషనర్ ఇంచార్జి.

ఉచితము

అచ్చుబంగారానికి, వర్ణము, డిజైను అందములలో ఏమాత్రము తీసిపోని మా మాడరన్ న్యూగోల్డు, దానితో చేయబడిన ఆభరణాల ఏజన్సీకి నేడే వ్రాసుకుని, వెలకు రూ 725/-లు గడించుకొనండి. పతకములగల ఒక హారము, ఒక జత చెవిపోగులు, ఒక జత గాజులు, ఒకఉంగరం, 4 రుమాల మాడరన్ న్యూగోల్డు శాంపిలుగా పంపబడును. పూర్తి కేటలాగు, ఏజన్సీ షరతులు ఉచితంగా పంపబడును. 1 (2-69)

MODERN GOLD INDUSTRIES,
(A. P.) P. O. Box 203, Lahore.

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ బ॥ ద్వితీయ
1944 సం॥ ఫిబ్రవరి 11 శుక్రవారం
శు॥ ద్వి మ 3-13 పుష్య రా 11-36 శేష వర్జ్యం ఉ 7-38 మ.
బ॥తృతీయ ఫిబ్రవరి 12 శనివారం
శు॥ తృ పా 5-13 ఉత్త రా 2-0 వర్జ్యం ఉ 7-31 ల 9-17 మ.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ బ॥ ద్వితీయ
శుక్రవారము

ఆర్డినెన్సుల రాజ్యం

'బీభత్సం'! 'భీతావహం'. డిఫెన్సు నిబంధనలపేర అధికార వర్గము అనుసరించుచున్న పద్ధతుల వలన దేశమున వ్యాపింపచేయుచున్న పరిస్థితులను, కాశ్మీరు ప్రధాన భారత శాసనసభలో ఈ పదములలో వర్ణించారు. గత రెండు వత్సరములలో, అందు ముఖ్యముగ, కాంగ్రెసుపై ప్రభుత్వమువారు దాడి ప్రారంభించినదాది, అధికారవర్గపు చర్యలను గమనించుచున్నవారెవరూ, కాశ్మీరుగారి వర్ణనయందత్యుక్తి దోషమున్నదని గాని, పదములు తీవ్రమైన వని గాని చెప్పజాలరు. నిజ మాలోచిస్తే, ఆపదాలు తగినంత ఘాటైనవి కావనీ, కాశ్మీరుగారు చాలనిగ్రహంతోనే ఆపదాలు ప్రయోగించారనీ చెప్పవలసి వుంది. దేశీయాంగ సభ్యుడగు సర్ రెజినాల్డు మాక్సువెల్లుగారు చెలిపిన సమాధాన మెంత కల్పితమైనదో వేరుగ చెప్ప నక్కరలేదు.

డిఫెన్సు నిబంధనలను, దుర్వినియోగ మొనర్చుచు అధికారవర్గము విచ్చలవిడిగా సంచరించి దేశమున భీతావహాన్ని కలుగచేయుచున్న దనుటకు, నిదర్శనాలకోసం వెదుకుకోనక్కరలేదు. బ్రజనాథ్‌గారి నిర్బంధమును గురించిన, కేసులో అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి యంతటివాడు మొన్న "ఈ డిఫెన్సు నిబంధనలు మాచేతులను కట్టివేసినవి. మే మేమీ చెయ్యలేకుండా వున్నాము" అని పల్కిన వాక్యములకంటె, అధికారవర్గ నిరంకుశచర్యలకు తీవ్రతర మగు ఖండన యుండజాలదు. డిఫెన్సు నిబంధనల తెర నుపయోగించుకొని అధికారవర్గము ప్రతిచోటను న్యాయస్థానముల తీర్పుల చిత్తుకాగితపు ముక్కలవలె కాలదన్ని స్వేచ్ఛగ వ్యవహరించుచున్నవి.

ఇట్టి చర్యల ఖండించినది ఒక్క అలహాబాదు హైకోర్టు మాత్రమే గాదు. కలకత్తా హైకోర్టులో, న్యాయమూర్తుల కండ్లమెదుట, ఆ క్రిందటి క్షణమున నిర్దోషులుగ వదలి చేయుటకు ఉత్తరువు చేయబడిన ముద్దాయిలను, పోలీసు అధికారులు డిఫెన్సు నిబంధనలపేర బహిరంగముగ నిర్బంధించిరి. లాహోరు హైకోర్టులో నొక ముద్దాయి తరఫున వాదించుటకు వచ్చిన న్యాయవాది పాదిరివాలాంగారికి గూడ ఇట్టి గతియే పట్టినది. ఒకానొక నిర్బంధితుని విడుదలచేయవలెనని బీహారు హైకోర్టు వారు గావించిన ఉత్తరువునకు గూడ అట్టి గతియే పట్టినదని వార్తలు తెలుపుచున్నవి. హైకోర్టుల ఉత్తరువులకే దిక్కులేనపుడు, అధికారవర్గ నిరంకుశచర్యలనుండి ఇక ప్రజలకు రక్షణ యెక్కడ. అత్యంత నిగ్రహమునకు పేరుపొందిన విదేశరాష్ట్రములందలి ఉన్నత న్యాయస్థానములచే సీ విధముగ ఖండింపబడిన పరిపాలన నాగరికమైనదని చెప్పగలిగేట్లు?

ము న్నగారవించి సదరు నిబంధనను సవరించుకొనుటకు మారు, దేశరక్షణ శాసనమునే సవరించి, సర్వాధికారముల కల్పించుకొనుచు ఆర్డినెన్సును గావించిరి. ఆ యధికారముల నింకను విపుల మొనర్చి, డిఫెన్సును అధికారమును సబార్డినేటు అధికారులకుగూడ నొసగుచు నిటీవల మరియొక ఆర్డినెన్సును సృష్టించుకొనిరి. ఈ ఆర్డినెన్సుల నింతవరకు శాసనసభ యెదుట నుంచి, ఆమోదము నందుటకు ప్రభుత్వమువారెట్టి ప్రయత్నమును గావింపలేదు. కనుక నిజముగ నిది ఆర్డినెన్సుల రాజ్యం ఇట్టిస్థితిలో డిఫెన్సు నిబంధనల అధికారము, భారత శాసనసభ చేతనే యొసగబడె నని చెప్పుట కంటె సత్యదూర మగు విషయ ముండదు.

రాష్ట్రీయ ప్రభుత్వములు చలాయించుచున్న నిర్బంధాధికారములయందు జోక్యము గల్గించుకొనజాలమని సర్ రెజినాల్డుగారు దెలిపిన వాదము గూడ నిరాధారమైనదే. డిఫెన్సుశాసనము గావించినది కేంద్రప్రభుత్వము. రాష్ట్రీయ ప్రభుత్వమువారీ యధికారములను కేంద్ర ప్రభుత్వము తరపున చలాయించుచున్నారు. కనుక నీ యధికారములు దుర్వినియోగపరుపకుండ జూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వము పై నున్నది. కేంద్రప్రభుత్వ మీ విషయమున రాష్ట్రీయ ప్రభుత్వములకు సూచనలు గావించుట కధికారము గలదు. అట్టి సూచనలను కేంద్రప్రభుత్వము గావించుచునే యున్న దని సర్ రెజినాల్డుగారే, అధ్యక్షుని ప్రశ్నకు సమాధాన మొసగుచు నంగీకరించియుండిరి. కనుక, రాష్ట్రీయప్రభుత్వ విచక్షణతో జోక్యము గల్గించుకొనవీలులేదని సర్ రెజినాల్డుగారు దెలిపిన సమాధాన మెంత కల్పితమైనదో వేరుగ చెప్ప నక్కరలేదు.

డిఫెన్సు నిబంధనలను, దుర్వినియోగ మొనర్చుచు అధికారవర్గము విచ్చలవిడిగా సంచరించి దేశమున భీతావహాన్ని కలుగచేయుచున్న దనుటకు, నిదర్శనాలకోసం వెదుకుకోనక్కరలేదు. బ్రజనాథ్‌గారి నిర్బంధమును గురించిన, కేసులో అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి యంతటివాడు మొన్న "ఈ డిఫెన్సు నిబంధనలు మాచేతులను కట్టివేసినవి. మే మేమీ చెయ్యలేకుండా వున్నాము" అని పల్కిన వాక్యములకంటె, అధికారవర్గ నిరంకుశచర్యలకు తీవ్రతర మగు ఖండన యుండజాలదు. డిఫెన్సు నిబంధనల తెర నుపయోగించుకొని అధికారవర్గము ప్రతిచోటను న్యాయస్థానముల తీర్పుల చిత్తుకాగితపు ముక్కలవలె కాలదన్ని స్వేచ్ఛగ వ్యవహరించుచున్నవి.

ఇట్టి చర్యల ఖండించినది ఒక్క అలహాబాదు హైకోర్టు మాత్రమే గాదు. కలకత్తా హైకోర్టులో, న్యాయమూర్తుల కండ్లమెదుట, ఆ క్రిందటి క్షణమున నిర్దోషులుగ వదలి చేయుటకు ఉత్తరువు చేయబడిన ముద్దాయిలను, పోలీసు అధికారులు డిఫెన్సు నిబంధనలపేర బహిరంగముగ నిర్బంధించిరి. లాహోరు హైకోర్టులో నొక ముద్దాయి తరఫున వాదించుటకు వచ్చిన న్యాయవాది పాదిరివాలాంగారికి గూడ ఇట్టి గతియే పట్టినది. ఒకానొక నిర్బంధితుని విడుదలచేయవలెనని బీహారు హైకోర్టు వారు గావించిన ఉత్తరువునకు గూడ అట్టి గతియే పట్టినదని వార్తలు తెలుపుచున్నవి. హైకోర్టుల ఉత్తరువులకే దిక్కులేనపుడు, అధికారవర్గ నిరంకుశచర్యలనుండి ఇక ప్రజలకు రక్షణ యెక్కడ. అత్యంత నిగ్రహమునకు పేరుపొందిన విదేశరాష్ట్రములందలి ఉన్నత న్యాయస్థానములచే సీ విధముగ ఖండింపబడిన పరిపాలన నాగరికమైనదని చెప్పగలిగేట్లు?

"న్యాయవిచారణలో మేజస్ట్రేటులకు స్వాతంత్ర్యం లేదు"—ఫ్రాంక్ ఆంథోనీ

1-వ పేజీ తరువాయి

కోరుచున్న సభ్యుల సంఖ్యాబలము వుండవలసినంత ఉన్నదనిన్ని, అన్యథాభేదు తెలియజేసి సాయంకాలం యీతీర్మానము చర్చింపబడవలెనని నిర్ణయించెను.

తీర్మాన ప్రతిపాదనము కాశ్మీరుగారి ఉపన్యాసం

కాశ్మీరుగారు అజ్జర్న మెంటు తీర్మానమును ప్రతిపాదించుచు యిట్లుపన్యసించిరి:—

భారతదేశ రక్షణచట్టమును ఇండియా గవర్నమెంటువారే శాసించి యున్నారు. గనుక సదరు దేశరక్షణచట్టము ననుసరించిన దేశరక్షణ నిబంధనలను సక్రమంగా వర్తింపజేయవలసిన బాధ్యత కూడా ఇండియా గవర్నమెంటు వారిపై యున్నది. ఇండియా డిఫెన్సు చట్టమును శాసించినప్పుడు, ఆ చట్టమును జాగ్రత్తగా అమలు పరచెదమని గవర్నమెంటువారు అసెంబ్లీ సభ్యుల కొక అభయహస్తము నిచ్చియుండిరి గనుక, ఆ విషయంలో గవర్నమెంటువారి బాధ్యత మరింత ఎక్కువైయున్నది. న్యాయ విచారణ సూత్రములనే వ్యర్థ మొనర్చు అనేక ప్రాంతాలలో ఇండియా డిఫెన్సు రూల్సును వర్తింపజేస్తున్నారు. ప్రభుత్వ కార్యవర్గాధికారులు యీ విధంగా న్యాయసభలలో న్యాయం జరుగదనే అవిశ్వాసమును ప్రజాహృదయములలో నాటుచున్నారు. ఈ ప్రభుత్వ కార్యవర్గాధికారులు కూడా, న్యాయాధిపతు లిచ్చెడి సదుపదేశములను స్వీకరించి తమ తప్పులను సంస్కరించు కొనుకుండా, నూరు మిక్కిలి తాము శాసించిన చట్టములనే సమర్థించుకొనుటకు కృత్రిమ సాధనోపాయములను కల్పించు కొనుచున్నారు. రావాలపిండిలో పరిద్వాలాగారిని, అలహాబాదులో బైజనాథ్‌గారిని అరెస్టుచేయడం చాలా దూష్యమైన విషయం. వారిద్దరు న్యాయవాదులు. రాజకీయ నేరస్థుడుగా అనుమానింపబడిన యొకని తరఫున వారు వకీళ్లుగా ఉండి పనిచేయడము తప్ప ఆ న్యాయవాదులు చేసిన తప్పిదము మరేమియులేదు.

ఫ్రాంకు ఆంథోనీగారు

ఫ్రాంకు ఆంథోనీ గారుపన్యసించుచు ఇట్లు చెప్పిరి. నేనుకూడా న్యాయవాదినే. న్యాయవాదుల హక్కు స్వాతంత్ర్యములను యీ విధంగా చిత్రభంగ చేయడం చూస్తే నాకు అమితమైన మనస్తాపము కలుగుచున్నది. నేరారోపణచేసే అధికారమున్నూ ఆ నేరమును విచారణచేసే అధికారమున్నూ ఒక్కనియందే ఉండుట యీ దేశపరిపాలనయందు చాలా దూషింపదగిన విషయము - మేజస్ట్రేటులు కోర్టులందు బ్రిటిష్ న్యాయవిచారణ ధర్మ సూత్రములను వక్రంగా అన్వయించి అక్రమంగా ప్రయోగించుట మాత్రమేగాక, ఆ ధర్మసూత్రములను ఆధోగతికీడ్చి, నీతిబాహ్యుల్ని చేస్తున్నారు. మేజస్ట్రేటులనబడే ఉద్యోగవర్గము ఏర్పాటైన దాస్యభూయిష్ఠతో దోరసిలాగ్గా వ్యవహరిస్తోంది. న్యాయవిచారణ చేయడంలో మేజస్ట్రేటులకు స్వాతంత్ర్యమనేది లేదు. అందుకు మేజస్ట్రేటులను మాత్రమే నిందించుటకు వీలులేదు. తాము పోలీసు శాఖాధికారులకు లొంగి లోబడియుండవలసినవారమని మేజస్ట్రేట్లు నాతో అన్నారు. వారి స్వతంత్రత యిద్దరు నడుపరించి నిర్దోషులని విడుదల చేయవలసినవారికి కూడా, తమ మనస్సాక్షికి వ్యతిరేకంగా, ఇతరులచే ప్రేరేపితులై శిక్షలు విధిస్తున్నారు. దీనికి తోడుగా, ప్రభుత్వకార్యవర్గమువారు చుండశాసనంగా అధికారం నలాయిస్తూ లాయర్లనుకూడా హింసించి పీడించడం ప్రారంభించినట్లయితే, దేశంలో ఇక ప్రజాపరిపాలన మనగా అధర్మస్వవహారము, ప్రజాపీడనము తప్ప వేరేమియు కాదనెడి ప్రభుత్వపద్ధతిని అమలుపరచినట్లగును.

పండిట్ యల్. కే. మైత్రాగారు

ఆపత్కాల పరిస్థితులు దేశంలో ఏర్పడినవని ప్రభుత్వమువా రొక్క పర్యాయం ప్రకటించిన త్వరాత, రాష్ట్రీయప్రభుత్వాల మీద కేంద్రప్రభుత్వానికి సర్వాధికారము ఏర్పడగలదు. అట్టిపరిస్థితిలో రాష్ట్రీయప్రభుత్వాధికారమెత్తివేసి పిస్తారినియున్నకో కేంద్రప్రభుత్వాధికారముకూడా అంతిమేరకు పిస్తరింపబడియుండును. నిన్నటి దినము హోంమెంబరు ఉపన్యసించుచు, ఇంతవరకూ గవర్నమెంటువారు ప్రజాభీష్ట ప్రతికూలంగాగాని, పక్షపాతంచేయవలెననే సంకల్పంతో గాని చర్యలు జరుపలేదనియు మందు జాగ్రత్తకొరకు మాత్రమే ప్రభుత్వ చర్య లుద్దేశింపబడెననియు చెప్పిరి. ఈ అజ్జర్న మెంటు తీర్మానంలో చెప్పబడిన ఇద్దరు న్యాయవాదులను అరెస్టుచేయడం ప్రజాభీష్టప్రతికూలంకాదా? పగచేత చేసిన పనికాదా? ఇదంతా ముందు జాగ్రత్తకోసం చేసిన బందోబస్తు వంటిదేనా? ఈ దేశంలో నియానిరంకుశాధికారమును అలహాబాదు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి పల్కిన వాక్యములకంటె ఎక్కువ తీవ్రమైన వాక్యములలో ఎవ్వరూ గర్హించజాలరు.

"ఇండియా డిఫెన్సు నిబంధనలు మా న్యాయ విచారణాధికారములను స్తంభింపజేసి నిర్వీర్య మొనర్చినవి. ఏమి చేయుటకున్నూ మాకు శక్తిలేదు" అని ఆ ప్రధాన న్యాయమూర్తి అన్నాడు. ఇటువంటిమాటలు ఆ ప్రధానన్యాయమూర్తి అన్నతర్వాత పరువు మర్యాదగల ఏ ప్రభుత్వమైనను పండిట్ బైజనాథ్‌గారిని విధిగా విడుదలచేసి యుండవలెను.

అఖిలచంద్ర దత్తగారు

ముద్దాయి లైనవారితరఫున పనిచేసిన వకీళ్లను అరెస్టుచేయడం చాలా ఘోరం. దానికి సాటియైన అక్రమ మింకొకటి నాకు కన్పించడంలేదు. ప్రభుత్వమువారి చర్యను దూషించుటకోసమే యీ తీర్మానం ప్రతిపాదింపబడినది. కాని, ప్రభుత్వ చర్యను అందరికంటె ఎక్కువగా అలహాబాదుహైకోర్టు ప్రధానన్యాయమూర్తియే దూషించియున్నాడు. ఈ ప్రభుత్వచర్య లన్నియు భారతదేశ రక్షణకొరకేనా? నిరంకుశ ప్రభుత్వవర్గమువారి భారతదేశమును రక్షించుటకే గాని, భారతీయుల భారతదేశాన్ని రక్షించుటకు కాదు.

మౌలానా జఫరాలీగారు

భారతదేశ స్వాతంత్ర్యమును గూర్చి మాట్లాడిన వాళ్లందరినీ నేరస్థులుగానే పరిగణిస్తున్నారు. ఇండియా కార్యదర్శియైన అమెరికాకూడా ఇండియా స్వతంత్రరాజ్యంగా ఉండవలెనన్నాడు. కనుక అమెరికనుకూడ యెందుచేత అరెస్టుచేయరాదు? దేశంలో పోలీసు ఉద్యోగులదే సర్వాధికారంగా ఉండి-న్యాయసభలు నిర్వీర్యమైనాయి. హోంమెంబరుగారు తమ అధికారపదవినుండి విరమించేలోపుగా ప్రజలకు పౌరస్వాతంత్ర్యాలను లభింపజేయగోరుచున్నారు.

హోంమెంబరుగారి సమాధానం

హోంమెంబరగు సర్ రెజినాల్డు మాక్సువెల్లుగారు ప్రభుత్వపక్షమున సమాధాన మొసంగుచు యిట్లు చెప్పిరి:—

ఇండియా డిఫెన్సు రూల్సును అమలు పరచుటలో కేంద్ర ప్రభుత్వము నకున్నూ రాష్ట్రీయప్రభుత్వములకున్నూ ప్రత్యేక బాధ్యతలు విభజనగావింపబడియున్నవి. కేంద్ర ప్రభుత్వ మొకచట్టమును శాసించుటకు జవాబుదారై యున్నప్పటికీ, ఆ చట్టమును అమలుపరచెడి కార్యనిర్వహణాధికారముకూడా కేంద్రప్రభుత్వమునకే ఏర్పడజాలదు. ఇండియా డిఫెన్సురూల్సును అమలుపరచుటలో ప్రతి చిన్నచిల్లరసందర్భవిషయంలోను కేంద్రప్రభుత్వము పూనుకొని వ్యవహారచక్రమును నడిపిస్తూ ఉండడం సాధ్యంకాదు. అంత పెద్దపనికి కేంద్రప్రభుత్వం పూనుకోవలెనంటే, ఢిల్లీలో ఉన్న సెక్రటరీల కార్యాలయసిబ్బందిని పదిరెట్లుగా పెంచి పెద్దది చేయవలసియుంటుంది. ఆ విధంగా పూనుకుని ఈ వ్యవహారచక్రమును ఢిల్లీనుంచి త్రిప్పుకూ ఉన్నప్పటికీ, బెంగాలరాష్ట్రంలోను, సింధురాష్ట్రంలోను సబ్సిడీలను పక్షపాతంతులు చూపించే అధికారములయందు కేంద్రప్రభుత్వం చీటికి మాటికి జోక్యం కలుగజేసికొనుచూ ఉండేయెడల సబ్సిడీలీసువారు అట్టిపనిహర్షిస్తారా?

పరిద్వాలాగారి విషయంలో ఆయన ఏ కేసులో పూనుకొని న్యాయవాదిగా పని చేయుచుండెనో, ఆ కేసులో ఆయన నిర్వర్తించవలసినపని పూర్తియైన పిమ్మటనే ఆయన అరెస్టుచేయబడెను. ఒక నిర్బంధితునివిషయమై సక్రమ న్యాయవిచారణ జరుగవలెనని కోరుచు బాధలు చేయబడిన పరిణామసందర్భంలో కొన్ని కాగితములను ఆయన ఒక బారిస్టరుకు అందజేయవలసియుండెను. ఆ పని పూర్తియైన పిమ్మటనే ఆయన అరెస్టుచేయబడెను. కనుక, ఆయన న్యాయవాదివృత్తికి సంబంధించిన కార్యకలాపమునకు పంజాబు గవర్నమెంటు అడ్డుతగిలి జోక్యము కల్పించుకోలేదు.

(సభలో కేకలు:—ఆయనను హైకోర్టులోనే ఎందుకు అరెస్టుచేశారు? ఆయనను అసలు అరెస్టుచేయవలసిన అగత్యమేమిటి?)

కాంగ్రెసుసంస్థకు సంబంధించిన కొన్ని గూఢచారత్రాంగముల ప్రమేయంతోనే అతను పంజాబురాష్ట్రమునకు వచ్చియుండెను. అట్టి కుతంత్రములతో అతనికి ఏ భంగా సంబంధప్రమేయము కలదో నేనీ సభలో బహిరంగంగా చెప్పవీలు లేదు. కాని, అతని కట్టిప్రసక్తిప్రమేయము కలదని పంజాబుప్రభుత్వానికి బాగా తోచినందువల్లనే అతనిని అరెస్టుచేయుట సంభవించినది. అతడా పంజాబు రాష్ట్రములో ఉండవలెననే సంకల్పంతో లేను అని తెలియజేసిన పిమ్మట కొలదిరోజులకు అతడు విడిచిపెట్టబడెను.

పండిట్ బైజనాథ్‌గారి విషయంలో కూడా వారి న్యాయవాదవృత్తితో వారి అరెస్టుకు సంబంధంలేదు. సుమారొక సంవత్సరం క్రిందట మందుగుండు ప్రేలుడు వస్తువులతో సహా ఆగ్రాలో కొన్ని విద్రోహచర్యలను జరిపిన ఒక ముఠావారికి బైజనాథ్‌గారు ద్రవ్యసహాయం చేస్తున్నారని సంయుక్తపరగణాల ప్రభుత్వానికి తెలిసింది. జెయిళ్లలో నిర్బంధితులైన సెక్యూరిటీ ఖైదీలకున్ను, బయటనున్న విద్రోహులకున్ను ఆయన అనుసంధాన కర్తగా వ్యవహరిస్తున్నాడని కూడా తెలిసింది. అందువల్ల ఆయనను అరెస్టు చేయడమైనది. బైజనాథ్‌గారి కేసును గురించిన సందర్భ విశేషములను హైకోర్టువారికి నివేదించక పూర్వం కేసు ప్రారంభదశలో అలహాబాదు హైకోర్టుప్రధాన న్యాయమూర్తి పల్కిన వాక్యములను యీ అజ్జర్నమెంటు తీర్మానంలో ఉదహరించియున్నారు. ఆ కేసు ఇప్పుడు ఇంకా పరిశీలనలో ఉంది.

ఇండియా డిఫెన్సు రూల్సు వల్ల హైకోర్టువారి న్యాయవిచారణాధికారము స్తంభించి అరికట్ట బడెనని ప్రధాన న్యాయమూర్తి అన్నాడు. కాని, ఏ నిబంధనను ఉద్దేశించి అతడామాట అన్నాడో, ఆ నిబంధన డిఫెన్సు రూల్సులో చేరియున్నటువంటిది కాదు. ఇండియా డిఫెన్సు చట్టములో చేరియున్న నిబంధనను ఉద్దేశించియే అతడామాట అన్నాడు. కాని, ఇండియా డిఫెన్సు చట్టమనేది, యీ అసెంబ్లీసభవారి ఆమోదంతో శాసింపబడిన చట్టమైయున్నది. (సభలో కేకః:—న్యాయమూర్తి పల్కిన వాక్యాన్ని మీరు ఖండిస్తామని సవాలుచేస్తున్నారా?)

హోంమెంబరు:—అవును - ఇండియా డిఫెన్సు రూల్సువల్లనే హైకోర్టుల అధికారం అరికట్టబడెనను వాక్యము యీ అజ్జర్నమెంటు తీర్మానంలో ఉదహరింపబడిన వాక్యమైయున్నది. కాబట్టి, డిఫెన్సు రూల్సువలనూ హైకోర్టుల అధికారం అరికట్టబడుచున్న దనుటకు అవకాశము లేదని యీ సభవారి కెరింగించుచున్నాను.

మేజస్ట్రేట్లు అనేవాళ్లు దాసోహం అని వ్యవహరించే ఉద్యోగవర్గమని ఆంథోనీగారు పల్కిన మాటలకు నేను చింతించుచున్నాను. (సభలో కేకః:—ఆమాట ముమ్మాటికీ నిజం) గౌరవంగా జీవించే ప్రభుత్వోద్యోగులను గూర్చి అటువంటి నించా వాక్యములు పలుకరాదని నేను అధిక్షేపిస్తున్నాను. ఆ ఉద్యోగులు భారతీయులే-(సభలో కేకః:-గవర్నమెంటుచే నియమింపబడినవారు) భారతీయులలో గౌరవ మర్యాదగల ప్రజాసంఘములోనుండివచ్చిన వారే వీరు (సభలో కేకలు అధిక్షేపణలు.)

నవాబ్ జఫాలి మీర్ కత్ అలీఖాన్‌గారు

ముస్లింలీగుసభ్యుడు నవాబుకతు అలీఖాన్‌గారుపన్యసించుచు ఇట్లు చెప్పిరి. కేంద్రప్రభుత్వానికి రాష్ట్రీయప్రభుత్వానికి బాధ్యతలను విభజించడం కష్టసాధ్యమని హోంమెంబరుగారు అన్నారు. కాని ముస్లింలీగు మంత్రులుగల రాష్ట్రాల అధికారవ్యవహారములయందు కేంద్రప్రభుత్వం చాలా చిన్న విషయాలలోకూడా జోక్యం కలుగజేసికొనుచుచే యున్నది. ధాన్యం కంట్రోలు వ్యాపారంలో 200 మైళ్లుగాని, 250 మైళ్లుగాని గవర్నమెంటు కంట్రోలులో ఉండవలెనన్నే చిన్న విషయంకూడా కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రజాశాంతి భద్రతలకు గవర్నరు బాధ్యుడే, కాని అతడు ఇండియా గవర్నమెంటువారి చేతికిలుజొమ్మ (సభలో!—వినండి వినండి), ఇండియా డిఫెన్సు రూల్సును రాష్ట్రీయ ప్రభుత్వములు సవ్యంగా అమలు జరుపుటట్లు కనిపెట్టి చూడవలసిన కేంద్రప్రభుత్వానికి సాధ్యంకాదని తోచినయెడల, వెంటనే ఆ చట్టమునే ఎత్తివేయడం ప్రభుత్వ ధర్మం. రాష్ట్రీయ ప్రభుత్వాలకు మీరుఇచ్చిన అధికారమును రాష్ట్రీయప్రభుత్వములు చాలా ఘోరంగా దుర్వినియోగం చేసినప్పటికి మీరేమియు జోక్యం కలుగజేసికొనక జాలకున్నారు. ఇది ఎట్లుఉన్నదంటే, పిల్లవానిచేతికి ప్రమాదకరంగా పైకెడి టపాకాయనిచ్చి, ఆ పిల్లవాని కే మీ ప్రమాదం కలుగదనభ్రమించినట్లుగా ఉంది. దేశభక్తులైన రాజకీయ నిందితుల తరఫున వాదించుటకు యీ దేశంలోని న్యాయవాదులు లొకప్పుడు భయపడుచూ ఉండేవారు.

ఆర్డినెన్సులలో సి. ఆర్. దాస్ వంటి న్యాయవాది మాత్రమే అట్టిపనికి పూనుకొన్నాడు. తిలక్ మహాశయుని తరఫున వాదించుటకు అన్నాపంటి న్యాయవాది పూనుకొన్నాడు. కాని తిరిగి దేశంలో న్యాయవాదులకు చెనుకటి భయం ఏర్పడేటట్లుగా ఉంది.

కే. సి. నియోగీగారు

ఇండియా డిఫెన్సు చట్టము యీ అసెంబ్లీ సభవారు ఆమోదించి శాసించిన చట్టమే. కాని దానిలో ఏవైనా లోపములు కన్పిస్తే సవరించుటకుగాని, అది సక్రమంగా అమలు జరుగకపోతే, అందుకు కావలసిన కట్టుదిట్టములను చేయగోరుటకుగాని యీ సభవారికి అధికారావకాశమున్నది.

రాష్ట్రీయ ప్రభుత్వాలు జరిపెడి చర్యల విషయంలో అజమాయిషీ చేయుటకు కేంద్ర ప్రభుత్వానికి సాధ్యంకాదని హోంమెంబరుగారు అన్నారు. కాని, యిద్దరు న్యాయవాదుల అరెస్టులకు సంబంధించిన సందర్భ కారణములను సవిస్తరంగా హోంమెంబరుగారు దరియాపు చేసి తెలిసికొన్నారు. ఆ యిద్దరు న్యాయవాదుల కేసులలో జరిగే న్యాయ పరిశీలన నిష్పాక్షికంగా జరుగకుండా ముందుగా కొన్ని వ్యాఖ్యానములు కూడా ఇప్పుడుచేశారు. ఆరోపణకుగురైనవారు తమపక్షమున సమాధానము చెప్పుకొని వాదించుటకు కూడా అవకాశములు లేనివారైయున్నారు. ఏ నేరములు బైజనాథ్‌గారిమీదహోంమెంబరుగారు ఇప్పుడుతాకోపంపబడినట్లుగా చెప్పారో ఆ నేరములక్రింద బైజనాథ్‌గారి కేసు బహిరంగంగా విచారణచేయబడునని హోంమెంబరుగారు రోకళ్యారంటీ యివ్వవలెనని కోరుచున్నాను. అట్టిగ్యారంటీ యివ్వని యెడల హోంమెంబరు పిరికి పందగా ప్రవర్తించినట్లగును. రాజకీయ నేరస్థులనుబయోగాక ఆ న్యాయవాదులు తమ వృత్తి నియమములను అతిక్రమించిరనే నేరముకూడా వారి మీద ఆరోపింపబడెను. కనుక వారు యిబ్బడి దండన అనుభవించాలి.

కాశ్మీరుగారి జవాబు

తీర్మాన ప్రతిపాదకులైన కాశ్మీరుగారు చర్చించినదాని ప్రత్యుత్తర మొసంగుచు యిట్లు చెప్పిరి:—

ఇండియా డిఫెన్సు చట్టమును శాసించినప్పుడు ఆనట్టుగా జాగ్రత్తగా అమలుజరిగేటట్లు కనిపెట్టి చూస్తామని ఇండియా గవర్నమెంటు అభయహస్త మిచ్చియుండెను. ఈ అభయహస్తమును గవర్నమెంటు వారెంతవరకు ని

భారతవిమానదళంకు రెక్రూట్‌మెంట్

చెన్నపురి, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరుగారు (విమానదళము) విమాన దళములో చిగుర పనులను తీర్చుట కొందరికోరు అభ్యర్థులను సంబంధించి నెట్టు చేసి కొనుటకు ఫిబ్రవరిమాసమునందు చిగుర పట్టణములలో పర్యటన మొనర్తురు.

ఫైటర్ ఆపరేటర్లు	ఎలక్ట్రీషియన్లు	సహాయస్థులు
ఇన్‌స్ట్రుమెంటు రిపేరర్లు	స్టోయిట్ మెకానిక్కులు	కోటోగ్రాఫర్లు
ఆకౌంటంట్లు	షీట్‌కొట్టటలో కుర్రవాళ్లు	వగయిరా, వగయిరా.

పట్టణములు	సందర్శించు స్థలములు	తేదీలు
మచిలీపట్నం	త్రిలోచనస్ బంగళా	ఫిబ్రవరి 14, 15,
చిత్తూరు	,,	,, 16, 17, 18
రాణిపేట	,,	,, 19, 20, 21, 22, 23 (ఉదయం)

దరఖాస్తుదారులు తమ విద్యాభదితరములను సర్టిఫికేటులతో హాజరుకావలెను. 18 మొదలు 38 సంవత్సరాల లోపు వయస్సుగల పురుషులు అర్హులగుదురు.

దీర్ఘకాలపు దగ్గులు త్వరగా నివారణయైనవి

బాధాకరమైనదగ్గు, గొంతునందుమంట, నొప్పి కలిగించును. శ్వాసనాళములు వాచి అందు మూలమున తీవ్రమయిన ప్రమాదములుకూడ కలుగుటకు అవకాశ మేర్పడుచున్నది. గనుక అట్టిబాధ కన్పించినవెంటనే విమనివారకమగు పెప్సు ఆగ్రూణగుళికలను సేవింపుడు.

పెప్సుబిళ్ల నోటిలో కరిగినప్పుడు ఘాటు కలిగిన ఆవిరి బయలుదేరి ఊపిరితిత్తులలోనికి ప్రవేశించుచున్నది. గొంతులోని అంటు జాడ్యమును కలిగించే క్రిములను పెప్సు సంహరించును. వాటి నివారించుట వలన రొమ్ముకొప్పి, దగ్గు, పడిసెము హరించును.

ఏజెంటులు:—
మెసర్సు దాదా & కో., పార్కుటౌన్, మద్రాసు.

ఎల్లప్పుడు పెప్సు నే సేవింపుడు.

PEPS

విమనివారకమైన ఆగ్రూణగుళికలు

శతపుట కృష్ణాభ్రక భస్మం

మధుమేహము, అతిమూత్రము, మూత్రపు చురుకు, మంట, పుళ్లసట్టము, పాడిదగ్గు, మొదలగు సమస్త మేహవ్యాధులకు శ్రేష్ఠమైనది. గర్భిణులు గూడ వాడవచ్చును. అనుపానము, పథ్యము మందుతో పంపబడును. 20 దినములకు 1 తులం రూ 4.

చరకాశ్రమము,
92, అగ్రహారం: గుంటూరు.

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన బాధల్లవలన ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అనేక బాధలు పడుదురు. వీటి కన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను (Phillip's milk of Magnesia) వాడవలసినదని డాక్టర్లు గట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న ఆమ్లమును(Acid)కడుపులోఅపాయకరమైన ఏవిధమగు వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టుచేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేగులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించి మంచిమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెరుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లి యొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచి దుకాణములలోను 8 మిస్టులకద్దను 4 పౌన్సుల కిపాలలోను 12 పౌన్సుల కీపాలలోను దొరకగలదు. మంచి వాసనగల మాత్రలుకూడా దొరుకును. ముఖ్యముగా గర్భిణీ స్త్రీలకు యిక్కువ ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయి బాధలను కట్టించును. M-33-V

చదువురాని చాకలి క్లిడర్ పని చేసింది!

చిత్తూరుకోర్టులో వాదన

చిత్తూరు, ఫిబ్రవరి 8:—

చిత్తూరులో చాకలి మంగమ్మ యను నొకతె తన యింటివద్ద తన తాపులో మునిసిపాలిటీవారికి తెలుపకనే పెంకాయ మట్టలతో చుట్టుగోడలు లేక స్తంభముల మీద కప్పు వేసుకొనినట్లును, నటుపై మునిసిపాలిటీవారు సదరు కప్పును తీసివేయించవలెనని నోటీసు నిచ్చినను తీసివేయలేదనిన్ని తెలుసుకొని మునిసిపల్ కార్యనిర్వాహకులు సదరు మంగమ్మను జిల్లా మునిసిపాలిటీ చట్టము 317, నిబంధన క్రింద ప్రాసిక్యూట్ చేసిరి. దీనిని నిన్నటి దినము స్పెషలు సబ్ మాజిస్ట్రేటుగారు విచారించిరి. అప్పుడు, చాకలి మంగమ్మ తన బాగాలో గోడలు లేక స్తంభములపై మట్టలతో చుట్టవచ్చుడ్డలు తోముకొనుటకై నీడకుగాను పందిలి వేసుకొనినది తనకు నేరముగా తోచలేదనియు, దానిని తీసివేయించవలెనని జారీ చేసిన నోటీసు తనకందలేదనిన్ని కోర్టులో చెప్పి 1934, A. I. R. యొక్క 190, పేజీలోని అలహాబాదు హైకోర్టు జడ్జిమెంటును చూపినది.

అటుపైన మాజిస్ట్రేటుగారు వకీలును చెట్టుకొనెదవా, వాయిదా యిస్తానని అడిగిరి. నాకట్టి శక్తిలేదని మంగమ్మ బదులు చెప్పెను. అయితే, నేరము నొప్పుకొనుమని మాజిస్ట్రేటు గారనిరి. ముద్దాయి నేరము నొప్పుకొనెను. పిమ్మట, మాజిస్ట్రేటుగారు రెండు రూపాయలను మాత్రం జరిమానా విధించిరి. కోర్టులోనుండిన వార్లలో నొక రాయపరాధము నీయగా చాకలిది యపరాధమును చెల్లించి మేజిస్ట్రేటు గారియొద్దనుండిన లాబుక్కును తీసుకొని యింటికివెళ్లెను.

చిత్తూరులో భూకంపము

మొన్నటి సాయంకాలము 7 ఘంటలకు చిత్తూరులో భూకంపము కొద్దిగా సంభవించినదని కొందరు ప్రజలనుచున్నారు.

అన్నదానము

చిత్తూరులో సుప్రసిద్ధ వర్తకులు, ధనికులున్నైన నటకల శ్రీ రామనాథం చెట్టిగారు మొన్నటి దినము చిత్తూరులో నతి సంభ్రమముగా జరిగిన తమ కుమార్తె వివాహ సందర్భమున చిత్తూరు జీవకారుణ్య సమాజములో సుమారు 500 మంది దీనలకన్నదాన మతి తృప్తిగా చేసిరి. మరియు వివాహమునాటి సాయంకాలము మైసూరు ఆస్థాన విద్వాంసులైన శ్రీ రాజం అయ్యంగార్ వారిని తమ పక్కవాద్యములతో రప్పించి సంగీతకచ్చేరి వైభవముగా జరిపిరి.

మిసెస్ ఎ. వి. యన్. కళాశాల విద్యార్థిసంఘ వార్షికోత్సవం

ఆంధ్ర విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపాధ్యక్షులు శ్రీ లక్కరాజు సుబ్బారావు గారి అధ్యక్షతను 4 వ తేదీన విశాఖపట్నం మిసెస్ ఎ. వి. యన్. కళాశాల ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘ వార్షికోత్సవం జరిగింది. అధ్యక్షులవారు గత నలభై సంవత్సరముల భారత రాజకీయ చరిత్రను సింహావలోకనం చేసి, ఈ యుద్ధారంభమున కాంగ్రెస్ వారు మంత్రిపదవుల విసర్జించినందుకు వారి నర్యను విమర్శించిరి. కాంగ్రెస్ రాజకీయ ఆత్మహత్యను చేసుకొనినదని నుడిచిరి. యుద్ధకార్యములందు యెవ్వరేవిధముగ సాయపడినను, జర్మనీగాని, జపాన్‌గాని భారతదేశంపై దండెత్తితావలెనని కోరు అజ్ఞానులు భారతదేశమునం దున్నారనూలేరని ప్రకటించిరి. మతి చెడినవాడు తప్ప మరెవ్వరూ స్వపరిపాలనకు బదులుగా మరొక పరిపాలనను కోరుకొనరని చెప్పిరి.

ఉపన్యాసం ముగించుచూ, విద్యార్థులు కుల మత శీలకలలో పడక సాంఘిక సామరస్యమును నెలకొల్పి కృషిచేయవలసిందని హెచ్చరించిరి.

వైదికధర్మపరిషత్తు వార్షికోత్సవం

జటాశంకర్ల పురుషోత్తంగారి అధ్యక్షతను సంధ్యాసమయ వైదికధర్మపరిషత్తు నాల్గవ వార్షికోత్సవం ఈ నెల 5,6 తేదీలలో జరిగినది. హిందూమతోద్ధరణమునుగురించి గోపరాజు బ్రహ్మంగారావుగారు ఉపన్యసించిరి. అధ్యక్షులు సంస్కృతభాషాప్రాశస్త్యమును గురించి మాట్లాడుచు హిందూమతము యొక్క నిలకడయంతయు సంస్కృతభాషపై నాధారపడియున్నదనిరి. 6 వ తేదీన మంగళాల కృష్ణశాస్త్రిగారు సంస్కృత పాఠశాలా ప్రారంభోత్సవమును జరిపిరి.

రాయచోటి ట్రెయినింగుస్కూలు వార్షికోత్సవం

డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పి. యస్. కెడ్డిగారి అధ్యక్షతను రాయచోటి ప్రభుత్వోపాధ్యాయ పాఠశాల 60 వ వార్షికోత్సవము గత శుక్ర, శనివారములందు జరిగినది. అధ్యక్షులు పాఠశాల సర్వతోముఖాభివృద్ధిని కొనియాడుచు అందుకు బాధ్యులైన ప్రధానోపాధ్యాయులు పి. రామారావుగారిని అభినందించిరని మాకు వ్రాయబడినది.

రసాయనశాఖలు

మద్రాసులో నుండునట్లు సిండికేటు వారి తీర్మానము

గుంటూరు, ఫిబ్రవరి 8:—

నిన్న ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేటు వారుకూడ రసాయనశాఖలు మద్రాసులో నుండునట్లే తీర్మానించారట!! కారణమేమన రూ 48000/- రసాయన శాఖలు గుంటూరుకు మార్చుటకు కావలెనట. ప్రస్తుత పరిస్థితులలో విశ్వవిద్యాలయము ఈమొత్తము ఖర్చుపెట్టలేదని తెలియుచున్నది.

గూడూరు కాంగ్రెస్‌వాది కేసు

3 వ తేదీ సాయంకాలము గూడూరు సబ్ కలెక్టరు జాన్ లైస్‌దొరగారి యెదుట గుడ్డేటి వీరసుబ్రహ్మణ్యంగారిని పోలీసువారు హాజరుపరచిరి. సబ్ కలెక్టరువారు సుబ్రహ్మణ్యంగార్ని కొన్ని ప్రశ్నలడిగిరి. సుబ్రహ్మణ్యంగా రందుకు తగ్గ సమాధానముల నొసగిరి.

కడపలో మలేరియా జ్వరం

మలేరియా రోగాలు రోజు రోజుకూ హెచ్చుతూ వున్నట్లు కన్పిస్తుంది. రోజుకు 900 మంది రోగులు చికిత్సకై ఇచ్చుటి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చుచున్నట్లు తెలియుచున్నది. జిల్లా ఆరోగ్య శాఖాధికారి యం. రామస్వామి అయ్యంగార్ వెంటనే తగుచర్య తీసుకోవలసిందని మునిసిపల్ హెల్తు ఆఫీసరుగార్కి వ్రాసినారు. వ్యాధి తీవ్రత తగ్గినట్లులేదు.

అఖిలభారత గ్రంథాలయ మహాసభ ఆంధ్ర ప్రతినిధులు

ఆరవ అఖిలభారత గ్రంథాలయ మహాసభ వచ్చే ఈస్టరు సెలవులలో ఉత్తర హిందూస్థానమున జయపూరు పట్టణమున జరుగును. దీనికి ప్రతినిధులుగ పోదలచు గ్రంథ భాండాగారులు, గ్రంథాలయ సేవకులు, ఉద్యమాభిమానులు దయచేసి మా కార్యాలయమునకు వెంటనే తెలుపగోరిదము. మరియు పథలో చదువుటకు గ్రంథాలయోద్యమమునకు సంబంధించిన వ్యాసములను, ప్రవేశపెట్టదలచిన తీర్మానములకు ఫిబ్రవరి నెలాఖరులోపల చేరులాగున సెక్రటరీ, ఇండియన్ లైబ్రరీ ఆసోసియేషను ఆఫీసు, ఇంపీరియల్ లైబ్రరీ, 34 చిత్తరంజన్ ఎవెన్యూ, కలకత్తా చిరునామాకు పంపవలెను. వ్యాసములు, తీర్మానములు ఆంగ్లములో వ్రాయవలెను. తీర్మానపు ప్రతులను మా కార్యాలయమునకు కూడ పంపగోరెదము.

పా. నాగభూషణం,
కార్యదర్శి, ఆం. దే. గ్రం. సంఘము.

కాకినాడ కల్లు వేలం

కాకినాడ డివిజనులో కల్లుదుకాణాల వేలం పాటలందు 1944-45 సంవత్సరానికి నిరిటేసున్న సూటికి 24 నుండి 8 శాతంలగట్లు పెరిగింది.

పశ్చిమగోదావరిలో వేలం

4 వ తేదీ యివ్వటి జరుగకలసి యుండిన పారాయి అంగళ్ల ఇజారాపాటలు వాయిదా పడినవి. కారణము విచారింగా, ఈ తూరి ప్రభుత్వమువారు ప్రతి అంగడికిని యివ్వదగిన పారాయిని గరిష్ఠ పరిమాణమును నిర్ణయించెదరనియూ, ఆ లెక్కలు రాకపోవుటయే కారణమనియు తెలియవచ్చినది.

బహిష్టు యెండువల్ల నిలిచిపోయిన "దుతుప్రవర్తిని" ఒక్కదినములో గుణపరిచి, ఋతుస్రావమును యథాప్రకారం చక్కపరచును. జరీబు 2/8 పోస్టేజి అ.12. "గర్భనిరోధి" "వర్జితి" శాశ్వతమునకు రు 3 తాత్కాలికం రు 1-8 పోస్టేజి అ.12
Kaviraj R. CHAKRAVORTY. (A P. M.)
24, Dabendra Ghose Road Calcutta.

ఉచితము



మా మినర్వాగోల్డు గురించి అందరికి తెలియజేయుటకుగాను 6 తులా న్యూగోల్డు, ఒక జత చెవిపోగులు, ఒకజత గాజులు, 2 ఉంగరములు మొదలయిన సెట్టుగల శాంపిల్సు, యీ తగ్గింపుసౌకర్యం తీసివేయకముందే తీసికొనువారికి చౌకధరకు యివ్వదలచినాము. ఇది బంగారు గీటురాతిమీద అసలుబంగారంవలె నుండి, దానితో కలుపుటకు నీలుగా నుండును. సచిత్రమైన క్యాటలాగు, పూర్తి వివరములు ఉచితము. 3 (2-56)

NEW GOLD SUPPLY CO,
P. B. 39, Amritsar.



ఇంకను యెక్కువ శబ్దమునకు పెద్దరంపోవారి స్వారంటీ.
జి. స్టీడ్ & కంపెనీ, పెట్టు.

"స్టెడ్"

గ్రామోఫోన్ సూదులు.







ఉచితం! ఉచితం!! ఉచితం!!!



అమెరికన్ రివాల్వర్లు తయారీలపు మాదిరిగా ఆరుగుళ్ల ఆటోమెటిక్ రివాల్వర్లు యిక్కడ తయారు చేయబడుచున్నవి. ఈ పిస్టలు బరువు షుమారు 15 పౌ॥ లు. 10" పొడవు. దొంగలు, వ్యాధులకు తప్పక భయము కలిగించును.

దీనితోపాటు ప్రేమమైకపరచు, ఆయిలు, 25 గుండ్లు, 3 తులాల న్యూగోల్డు, రెండు జాంబాయి ఫ్యాషను న్యూగోల్డు ఉంగరాలు, ఒక సౌభాగ్యపు పోటో సెట్టు, వివరములు ఉచితముగా పంపబడును. మనికి 15 ఆణాల స్టాంపులు పంపుడు.

Sole Agents: 5(2-36)
AMERICAN PISTOL CO.,
(A. P.) HALQA No. 22. AMRITSAR. (Pb.)

ప్రకటన
ఇండియా ప్రభుత్వపు
బహుమతి పత్రాలు

విడుదల. 1944 జనవరి 15-వ తారీఖునుంచి డిజర్వు బాంకు ఆఫ్ ఇండియా శాలూకు అన్ని భారతీయ కార్యాలయములలోను, ఇంపీరియల్ బాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయములలోను, ప్రభుత్వపు ట్రెజరీలు, సబ్ ట్రెజరీలు అన్నింటిదగ్గను దొరకును. పత్రములు రు. 100లు, 10లు విలువలుగలవై యుండును. దరఖాస్తు ఫారముల అవసరములేకుండ కౌంటర్లదగ్గనే విక్రయింపబడును.

క్రమము. బాండు పత్రములు క్రమపద్ధతిని అనుసరించి విడుదల చేయబడును. ఒక్కొక్క వరుసలో లక్ష పత్రములుండును.

బహుమతులు. ఈ పత్రములకు వడ్డీలేదు కాని బహుమతుల పంపకమునకుగాను అరు మాసముల కొకమారు వంతున యే యే వరుసల పూర్తి అమ్మకము జరిగినదని ఇండియా గవర్నమెంటుకు సూచింపబడినదో ఆ వరుసలకు జనవరి 15, జూలై 15 తారీఖులలో చీట్లుతీయబడును. బహుమతులు యీ క్రింది పద్ధతిని ఉండును:—

పూర్తి చేయబడిన రు. 100ల పత్రముల ప్రతీ వరుసకు

1 బహుమానము రు. 50,000	- - - -	రు. 50,000
2 బహుమతులు రు. 20,000 చొ॥	- - - -	రు. 40,000
2 బహుమతులు రు. 5,000 చొ॥	- - - -	రు. 10,000
అరు మాసములకొకమారు ప్రతి లక్ష పత్రముల చరుసకుగాను యిచ్చే బహుమతీ ధనము	- -	రు. 1,00,000

పూర్తి చేయబడిన రు. 10ల పత్రముల ప్రతీ వరుసకు

1 బహుమానము రు. 2,500	- - - -	రు. 2,500
2 బహుమతులు రు. 1,250 చొ॥	- - - -	రు. 2,500
5 బహుమతులు రు. 500 చొ॥	- - - -	రు. 2,500
10 బహుమతులు రు. 250 చొ॥	- - - -	రు. 2,500
అరుమాసముల కొకమారు ప్రతి లక్ష పత్రముల చరుసకుగాను యిచ్చే బహుమతీ ధనము	- -	రు. 10,000

బహుమతి ధనము మీద ఆదాయపు పన్ను లుండదు.

బహుమతులపంపకము. బహుమతి గెలువగలిగిన పత్రము స్వంతదారు ఆ పత్రమును డిజర్వు బాంకు ఆఫ్ ఇండియా శాలూకు ఏ భారతీయ కార్యాలయముదగ్గగాని, ఇంపీరియల్ బాంకు ఆఫ్ ఇండియా కార్యాలయముల దగ్గగాని, ట్రెజరీ, సబ్ ట్రెజరీలదగ్గగాని బహుమతుల నిర్ణయానంతరము ఫిబ్రవరి 15 ఆ ప్రాంతములగాని, ఆగస్టు 15 ఆ ప్రాంతములగాని తన పాస్‌బుకులను చూపవచ్చు 1943 జనవరి 15-వ తేదీవరకు ప్రతి పత్రమును బహుమతీ నిర్ణయ సంవర్భములో బహుమతు యత్నములన్నింటికిని అర్హత కలిగియుండును. రు. 10ల చరున శాలూకు బహుమతీ ధనము రొక్కరూపములో యివ్వబడును. 100 రూపాయల చరుస చొచేరు బహుమతీ ధనము, నగదు రొక్కముగను మిగిలినది డిపెన్సు పత్రములుగనో లేక సేవింగ్స్ సర్టిఫికెట్ల రూపమునకో యివ్వబడును.

బహుమతులందినవారి జాబితా ప్రకటన. బహుమతులు గెలిచిన పత్రముల చరుస సంఖ్యలు చీటీలు తీసినరోజువారి ఫిబ్రవరి 15, ఆగస్టు 15 తారీఖులకు ముందుగా ఇండియా గెజిట్‌లోను పత్రికలలోను ప్రకటింపబడును.

తిరిగి చెల్లింపుట. 1949 జనవరి 15 నాడుగాని తదనంతరముగాని బహుమతీ పత్రముల పూర్తి విలువ తిరిగి చెల్లింపబడును.

ఇండియా ప్రభుత్వ ఆర్థిక శాఖచే ప్రకటింపబడినది.

AAA No. 621. TG.

"లివరెట్స్"
పిల్లల కడుపులో పిల్లవ్రోడు

అవి ఆరోగ్యానికి లక్షణాలు. మీ ఆరోగ్యాన్నీ అందాన్నీ కాపాడుకోనేందుకు ఉత్తమ ఆరోగ్య పోషక రసాయనం శాంతి అశోక సేవించండి. దానిలోని రసాయనవస్తువులకు తోడు, అనేక శతాబ్దాలనుంచీ స్త్రీవ్యాధులకు ఉత్తమ ఔషధమని ప్రసిద్ధికెక్కిన దేశీయ ఓషధి అశోక చేరివున్నది.

శాంతిఅశోక
ఉత్తమ గర్భాశయ రోగనివారిణి
శాంతి కుటీరం
తణుకు - పశ్చిమ గోదావరి జిల్లా.
సోల్ ఏజెంట్లు :- శ్రీ కృష్ణా జనరల్ స్టోర్స్, తణుకు.
SAK-10-TG

కాశ్మీర్
దగ్గుల అమోఘనివారిణి

134 ANDREWS LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ఆరోగ్యకర పానీయం - జలవర్గీకి తిరిగివచ్చారి

కాఫీ
ముడిగింజలు, వేపినవి, పొడిచేసినది
మా జే శ్రేష్ఠమైనది.
స్లాంబర్స్ కాఫీ ప్రొడక్ట్స్,
గుంటూరు.
బ్రాంచీలు ఆంధ్రదేశమంతటా వలపు.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

మీ గొంతును చూచుకొనుడు!
అది మీ శరీరములో భయంకరవ్యాధులను పుట్టించు పంచకమల క్రిములకు మీలో ప్రవేశించుటకు ముఖద్వారము.
వెంటనే త్వరపడి, యీ ద్వారము గుండా క్రిములలోపల ప్రవేశింపకుండా కాపాడుకొనుడు.
పుమిలెట్
రుచికరమైన బిళ్ళలు
వ్యాధులను నివారించి, రక్షించును. ఆనాసపండు గుణమింగుగలదు. గొంతు, ఊపిరితిత్తులలోని క్రిముల చంపునది.
బెంగాల్ కెమికల్ వారి ప్రొడక్టు

మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయి గాండర్ అండ్ కో.,
41, ఆండర్ స్ట్రీట్,

ప్రకటనలు

గుడివాడ బోర్డు హైస్కూలు

జుబ్లీ రజతోత్సవము ఈ నెల 12, 13 తేదీలలో జరుగును. పూర్వ విద్యార్థులు, అభిమానులందరు ఇదే ఆహ్వానముగా అంగీకరించి విచ్చేయ ప్రార్థితులు.

(సం) కారెల్ల రామయ్య,
వైస్ ప్రెసిడెంటు, ఎస్. జే. కమిటీ.

రాయదుర్గం పంచాయతీబోర్డు, రాయదుర్గం.

మద్రాసు టౌన్ ప్లానింగ్ ఆక్టు 1920

(మద్రాసు ఆక్టు 7 ఆఫ్ 1920) 901 నెంబరు ప్రకారము రాయదుర్గ పంచాయతీ బోర్డువారు తమకు వివరించిన యేరియాలకు టౌన్ ప్లానింగు స్కీము అవలంబించుటకు తీర్మానించియున్నారు.

తూర్పు :- రైల్వే ఎస్. నెం. 308, 307, 301, 200 పార్టు.

దక్షిణము :- కల్యాణదుర్గరోడు.

పడమర :- మార్కెట్ లేన్, ఓబులారిచారోడు.

ఉత్తరము :- ఎస్. నెం. 227, 222, 221, 220., రైల్వే కనకాలు రోడ్ ఎస్. నెం. 310.

మద్రాసు టౌన్ ప్లానింగ్ ఆక్టు సెక్షన్ 17 ప్రకారము, స్కీములో చేర్చబడిన యేరియాయందలి స్థలముమీద, పంచాయతి బోర్డువారి నుండిగాని, బాధ్యతగల ఉద్యోగి నుండిగాని అనుమతిపొందనిదే యెవరును, యేబిల్డింగును కట్టగూడదు. బిల్డింగుపని చేయగూడదు. కట్టుటకు కంట్రాక్టు కెరవేర్చగూడదు. లేదా కంట్రాక్టు చేసుకొనగూడదు.

(సం) సి. అప్పిరెడ్డి,
ఆనరరీ స్పెషల్ ఆఫీసరు.

పిల్లవాడు కనపడుటలేదు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 12 సం॥రముల వయస్సుగల నాకుమార్డు రేగటి నాగేశ్వరరెడ్డి, నంద్యాల మునిసిపల్ హైస్కూలులో రెండవ ఫారం చదువుచుండి, గత 14 రోజులనుండియు కనపడుటలేదు. అతడు కన్పించినయెడల దయచేసి నాకు దెల్పినవారికి రు. 50/- బహుమానము యివ్వబడును.

గుర్తులు:—కుడిముక్కుకు కుట్టినవంగ్రము, రెండు చెవులకు దంగ్రములు, కంటిదగ్గర దెబ్బతెరుగు, ఎడమ చెవిపైని కుట్టినవంగ్రము, ఎడమ బొడకు తెల్లనిదద్దు గలదు. పల్చటి, కొద్దిగా ఎర్రటి ఛాయవాడు.

రేగటి సుబ్బారెడ్డి,
గ్రామముసబు,
పెసరవాయి గ్రామము, బండి ఆత్మకూరు పోస్టు, నంద్యాల తా॥ కర్నూలు జిల్లా.

2-వ వారం క్రిక్కిరిసిన ప్రేక్షకసమూహానికి ప్రదర్శింపబడుతున్నది.

10—2—44 గురువారంనుండి
సాగర్ టాకీస్
ఆదివారంవరకు రోజు 3 ఆటలు
ఇతరరోజుల్లో 2 ఆటలు
సా॥ 6-15; రా॥ 9-30 గం॥లకు
భారతదేశానికి ప్రకాశ్ వారి కానుక
రామాయణగాథనుండి దివ్యమయిన ఘట్టము

రాంరాజ్య
(లవ-కుశ)
నటీనటులు:-శోభనసమర్త, ప్రేంఆది, ఉమాకాంత్, యశ్వంత్, మధుసూదన్.
ఆర్టు డైరెక్టర్లు:
విజయభట్, కానుదేశాయ్.

కట్టెల రేషనింగు ఏర్పాట్లు

ప్రభుత్వ వివరణ

మదరాసు, ఫిబ్రవరి 10:—

మదరాసు గవర్నరు అడ్వైజరు శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు కట్టెల రేషనింగు ఏర్పాట్లనుగూర్చి యీ క్రిందివివరాలను తెలిపిరి.

మదరాసునగరమున కట్టెల రేషనింగు స్కీము నిమయమై ప్రజలు వల్లడించుచున్న అభిప్రాయాలను ప్రభుత్వం విమర్శతో గమనించియున్నది. చెన్నపట్టణములో మొత్తం మీదగల 2 లక్షల కుటుంబాలలో నెలకు 30 అంతకు తక్కువ ఆదాయంగల మొదటిగ్రూపుకుటుంబాలు దాదాపు 180000 గలవు. ఈ మొదటిగ్రూపు కుటుంబాలలో 70 వేల కుటుంబాలు నెలకు 50 యూనిట్ల కంటె తక్కువవియ్యం పొందుచున్నవి. 60 వేల కుటుంబాలు 50 యూనిట్లకు మించి యియ్యము బడయుచున్నవి. ఈ మొదటి గ్రూపు కుటుంబాలన్నిటికి నెలకు మరొక సుండు కట్టెలు ఎక్కువగా యివ్వాలంటే అందుకు 3500 టన్నుల కట్టెలు నెలకు కావలసి యుండును.

ఫిబ్రవరి 16 వ తేదీతో అమలులోకి వచ్చే అసంపూర్ణమగు రేషనింగు ఏర్పాటు మూలమున మొదటిగ్రూపులో గల అన్ని చిన్న కుటుంబాలు నెలకు ఒకసుండు తతిమ్మ ప్రజలందరు నెలకు కనీసం 2 సుండ్లు బడయగల్గుదురు. గరిష్ఠ రేషను 7½ సుండ్లకు మించదు. గత మాసంలో అనేక కుటుంబాలకు కట్టెలేదొరకని కష్టస్థితి యీనెలలో కొంతైనా నివారణ అయి చెన్నపురి జనాభాలో మూడుపాళ్ల ప్రజలకు కనీసం రెండుసుండు దొరుకును.

కట్టెల రేషనింగు స్కీము ప్రకారం ప్రజలకు యిచ్చే కోటానుకూడా కొంత పెంచే అభిప్రాయంతో పొరుగు జిల్లాలనుండి కట్టెల సప్లయిలను నెలకు 11500 టన్నులనుండి 16500 టన్నులకు ఎక్కువచేయాలని ప్రభుత్వం ఉత్తరువు చేసియున్నది. కట్టెలను నిలవచేసి సంపూర్ణ రేషనింగు అమలులో వచ్చునపుడు మొదటిగ్రూపులో చిన్న కుటుంబాలన్నిటికి నెలకు కనీసం 2 సుండ్లు యివ్వబడును. తతిమ్మవారందరికి నెలకు కనీసం 3 సుండ్లనుండి 15 సుండ్లవరకు యిస్తారు. ఈ విధంగా పంచబడు మొత్తం కట్టెల పరిమాణంలో 95% 2 నుండి 5 సుండ్లు పొందే కుటుంబాలకు తతిమ 5% మాత్రమే 5 సుండ్లుకంటె యెక్కువ రేషనింగు పొందేవారికి సప్లయి అగును.

బియ్యం యూనిట్లకు సరిపోయేలాగు అందరికీ ఒకే పద్ధతి మీద కట్టెలు యివ్వాలనే వాదన సరియని ప్రభుత్వానికి దోచుటలేదు. వంట చెరుకు బియ్యమును వండుటకు వాడబడుట లేదు. మాంసము, పప్పుధాన్యాలు, కూరలు వండుటకుగూడా ఉపయోగమగుచున్నది. నీళ్లు కాచుకొనుటకు కూడా వాడబడుచున్నది. ఈ పదార్థములన్నీ కొనగలశక్తిని బట్టియే రేషన్లు నిర్ణయించడమైనది. గనుక కట్టెలను 2 నుండి 5 సుండ్లు పరిమాణముగల రేషనింగు సాధారణముగా న్యాయమనియే తోచుచున్నది.

జిల్లాలనుండి కట్టెల సప్లయి సరిగా రాకపోయినందున సంపూర్ణ రేషనింగుకు కొంత ఆలస్యమగుచున్నది. నిలవచేరగనే సంపూర్ణ రేషనింగు అమలులో రాగలదు. ఇపుడు కట్టెలరేషను చాలదని మొరపెట్టే అనేక కుటుంబాలు బియ్యంరేషనింగు ప్రారంభమైనపుడు జరిగినకీతిని తమకనీసం కోటానుకూడా చాలవరకు కొనకుండా యుండే సందర్భాలు కలుగునని ఎంచవచ్చును. అలా మిగిలేకట్టెలు చిన్న కుటుంబాల రేషనును పెంచుటకు ఉపయోగింపబడును.

వివాహాలకు దహనసంస్కారాలకు ప్రత్యేకముగా కట్టెలు సప్లయిచేయుటకు ఏర్పాటుండును.

బుక్కపట్నం డాక్టర్ అరెస్టు

శిద్దాపురం పాయిజన్ లఘికారి మరణం పర్యవసానం

పెనుగొండ, ఫిబ్రవరి 8:—

గత నవంబరు 20 వ తేదీ, మధ్యాహ్నం రెండు గంటలకు, శిద్దాపురం క్షామ ఉద్యోగి యం. యస్. రామకృష్ణన్ గారి శవము, శిద్దాపురం సమీపమునున్న ఒక భావియందు కన్పించెను. శవము పరీక్షార్థం బుక్కపట్నం లోకల్ పండు ఆసుపత్రికి పంపబడెను. వైద్యులు "శవము విపరీతముగా కుళ్లిపోయినదనియూ, అందుచే మరణ కారణమును నిర్ణయింప సుతరుగా దనీ చెప్పిరి."

అప్పటినుండియూ పోలీసువారు దర్యాప్తు చేయుచునే యుండిరి. వీరికి కొన్ని అనుమానములు కలిగెననియు, వాటి ఫలితముగా పోలీసువారు మొన్న రాత్రి 1 గంటకు బుక్కపట్నం డాక్టరు గారిని అరెస్టు చేసి నిన్న మధ్యాహ్నం అనంతపురం తీసుకు వెళ్లిరి.

ఈ రామకృష్ణన్ గారు శిద్దాపురం క్షామ నివారణ కేంద్రమునుండి మాయమైన 32 బస్తాలను గురించి విచారణ జరుపుచుండగా ఆకస్మిక మరణమునకు గురిఅయిరి. ఈ బస్తాలు మాయమైన సందర్భమున వంజిరెడ్డి మరి 18 మందిని అరెస్టుచేసిరి. కేసు 3 వ తేదీకి వాయిదా పడెనుగాని కృష్ణమూర్తి అను 19 వ ముద్దాయి ఇంతవరకూ చిక్కనందున తిరిగి 18 వ తేదీకి వాయిదా పడినది.

బందరులో కట్టెల కరవు

బందరు, ఫిబ్రవరి 8:—

ఈ 4 వ తేదీ జిల్లా కలెక్టరుగారు పచ్చి సరుకు కర్రధరలు నిర్ణయించినప్పటినుండి పచ్చిదిఅయినను సరుకు కర్రడిపోలవద్ద దొరకక పోవడముచే, కరువు పరిస్థితిని చర్చించుటకు పౌరులభ్ధ నిన్న సాయంకాలము శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతన జరిగెను. ప్రస్తుత పరిస్థితిని తొలగించుటకు తగ్గచర్య తీసుకోవలసిందని కలెక్టరుగారిని కోరుచు తీర్మానించబడెను.

పెరోలు మీద విడుదల

నరసరావుపేట, ఫిబ్రవరి 9:—

స్థానిక అడ్వకేటు శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డిగారు తంజావూరి జైయిలులో డిటెన్యూగనుండి వక మాసము పెరోలు మీద విడుదలయి గడచిన గురువారము 8 వ తేదీ నర్సరావుపేటకు వచ్చిరి.

కల్తీపాలు అమ్మినందుకు జరిమానా

ఫిబ్రవరి 8:— తాడేపల్లిగూడెంలో మల్లిపూడి రామన్న పాలల్లో నీళ్ళు కలిపి విక్రయించెనను నేరము క్రింద స్థానిక సబు మేజిస్ట్రేటు విచారించి 50 రూపాయల జరిమానా విధించినారు.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 10:—

వేరుసెనగ : (531 పౌ॥ దా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు రు. డిటాఆఫీసురకం 71-0-0 టు 72-8-0 వేరుసెనగ మూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కురకం 170-0-0 ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతోసహా 173-0-0 టెంగాయనూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-2-9; కొబ్బరికాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 205-0-0-

చక్కెర : కాన్పురు 48-3-3. 49-8-3. బంగారు, వెండి : నవరను 1-కి (దోకు దర) రు. 49-4-0; నవరను 1 కి (బ్లిరదర) 49-5-0; పెద్దా బంగారు తులం 71-5-6; గోధుమ మూసాకు॥ 1 కి 70-14-0; పీనుపెండి తులము 100 కి (రెడి) 126-4-0; తులంపెండి 1 కి 1-4-6.

ధాన్యపు ధరలు : పంజాబు సెనగలు 215 32-14-3; పంజాబు సెనగపప్పు 215 37-4-3; కందులు 205 పౌ॥ 32-0-9; పెసలు 225 పౌ॥ 32-8-3.

బొంబయి ధరలు

బొంబయి, ఫిబ్రవరి 10:—

జరిలా ప్రత్తి	నిన్నసాయంత్రం	నేడుమధ్యాహ్నం
మార్చివాయిదా	474-12	474-8
మే	470-8	471-0
జూలై	473-8	473-8
వెండి హాజరు	126-8	126-8
,, నెలిమ్మింటుబటువాడా	123-8	123-8
బంగారు హాజరు	71-1	71-1
,, నెలిమ్మింటుబటువాడా	71-0	71-0
నవరను	49 3	49-3

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 9:—

న్యూయార్కు ప్రత్తి : మార్చి 20·56/20·58; మే 20·19/20·20; జూలై 19·77/19·77; అక్టోబరు 19·27/19·27 ; డిసెంబరు 19·12 19·12; జనవరి 19·2/19·2 మిడ్లింగ్ హాజరు 21·23; మార్చి (గరిష్ఠధర) 20·58 (మధ్యాహ్నం 2 గం॥ 48 నిం॥కు)
కనిష్ఠధర 20·48 (ఉదయం 10 గ. 0 నిం॥కు)

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20·48
గతదినం	..	20·43
నేటి ముగింపు వెల		20·56
గతదినం	..	20·48

వ్యభిచార నేరములలో స్త్రీలకు శిక్షలు

కాజీ తీర్థాన నిరాకరణము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:—

వ్యభిచారము, లేవదీసుకొనిపోవు కేసులలో మద్దతుచేసినందుకు భార్యనుగూడ శిక్షించుటకై ఇండియన్ పీనల్ కోడ్లు 497, 498 సెక్షనులను సవరించు తనబిల్లును సెలక్టుకమిటీకి పంపవలెనని కాజీగారు గావించిన ప్రతిపాదనమును భారతశాసనసభవారు వోటులేకుండ నిరాకరించిరి.

కాజీగారు తీర్మానమును ప్రతిపాదించుచు ప్రస్తుత సమయమున భారతదేశములో ప్రాచ్యపాశ్చాత్యభావములు సమ్మేళనమగుటచే శిక్షలు కొక్కకాతిన్యము తగ్గెననని చెప్పెను. ఆంగ్ల శాసనముల ననుసరించి వ్యభిచారము సివిల్ నేరము; అపచారమునకు గురియైన భర్తకు మాత్రము సంబంధించినది. కాని భారతదేశములో నది క్రిమినల్ నేరమైనను భర్త తప్ప మరెవ్వరు ఒక స్త్రీని వ్యభిచారమునకై ప్రాసిక్యూటుచేయ వీలు లేదు. భారతదేశములో స్త్రీలస్థితి అభివృద్ధి యగుటచే పురుషులను శిక్షింపదగు నేరములకు స్త్రీలను సమానముగా బాధ్యురాండ్రనుగా చేయవలసియున్నది అని కాజీగారు చెప్పిరి.

నవల్ రాయ్ సమర్థనము

బిల్లును సమర్థించిన ఏకైకసభ్యుడు లాల్ చందు నవల్ రాయ్ గారు మాట్లాడుచు వ్యభిచారమునకు స్త్రీలనుగూడ శిక్షించుటవల్ల అట్టి నేరములు తగ్గుననియు స్త్రీయే ప్రోత్సాహము చేసినట్లు బుజువైన కేసులలో ఆమెకు శిక్ష విధించుట న్యాయమనియు చెప్పిరి.

శ్రీమతి రేణుకారే

శ్రీమతి రేణుకారే కన్యా యిట్లనెప్పెను: స్త్రీలకును, పురుషులకును ఒకే నైతిక ప్రమాణముండవలెను. ఒకే నేరమునకు స్త్రీలకు పురుషులకు సమాన శిక్షవిధించుట నాకు అంగీకారమే. కాని మొదట యిరువురికి సమాన హక్కులుండునట్లు చూడవలెను. ఏకపత్నీవ్రతము లేనంతవరకు స్త్రీలకొక నైతిక ప్రమాణము, పురుషులకొక నైతిక ప్రమాణము వుండకతప్పదు. కనుక కాజీగారు మొదట ఏకపత్నీ వ్రతమునకై బిల్లు ప్రతిపాదింపవలెను.

ఎస్. ఎమ్ జోషీగారు బిల్లును ప్రతిఘటించుచు, బహుభార్యాత్వమును ఆపుటకును, భర్త భార్యను పదలిపెట్టకుండ చేయుటకును శాసనము లేనప్పుడు స్త్రీలకు మరియొకకష్టము కలుగజేయుట న్యాయము కాదని చెప్పిరి.

స్త్రీలస్థితి అభివృద్ధియనుపదము తాను బిల్లు నంగీకరింపజాలనని సర్ రాజాగారు చెప్పిరి.

లా మెంబరు ప్రతిఘటన

న్యాయశాఖ సభ్యుడగు సర్ అశోక రాయ్ గారు ప్రతిపాదనమును ప్రతిఘటించుచు బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపుటవల్ల ఇట్టిశాసనము కావలెనని ప్రజలు కోరుటలేదని మాత్రమేగాక, అభిప్రాయము తెలిపినవారిలో నత్యధిక సంఖ్యాకులు బిల్లుకు ప్రతికూలముగా నుండినదనిగూడ స్పష్టమయ్యెనని చెప్పెను. వ్యభిచరించిన భార్యను శిక్షించుటయే కాజీగారి బిల్లు ఉద్దేశమగుటచే అందుకుగాను కాజీగారు ప్రత్యేకబిల్లు నెందుకు ప్రతిపాదింపరాదో తనకు తెలియుటలేదని అశోకరాయిగారనిరి.

సూరత్, ఫిబ్రవరి 9:

సూరత్ మునిసిపల్ ఎలెక్షనులకు ఈరోజున నామినేషను పేపర్లు దాఖలుచేయబడినవి. 40 ముస్లిమేతర స్థానములకు 33 గురు కాంగ్రెసు అభ్యర్థులకు పోటీలేరు. మొత్తం స్థానములలో 10 ముస్లిములకు, 2 పార్శీలకు ప్రత్యేకించబడినవి. 7 గురు ముస్లిం అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నుకోబడిరి.

ఘనసారచందిని
ఎరుపు, పసిమి, తెలుపుగల శగలు, మూత్రపు మంట, స్త్రీల కుసుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని అత్తరు సహా శెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-9.
పి. శి. పి. అండు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా
మదరాసు బ్రాంచి:—7, నీనుమొదలివీధి, జార్జిటౌన్, పెద్దటాకీస్ ఎదురుగ.

అశోకా అమ్లావేర్ ఆయిల్
కురులనుపెంచి-మెదడునుచల్లగానుంచును
విజయాకెమికల్ మద్రాసు

BASANT GOKHALE & CO.,
GANDHINAGAR, BANGALORE.
అపూర్వ అవకాశము
దాదాపు 75 సం॥లుగా ప్రసిద్ధిచెందిన శ్రీ పి. బి. బాజ్పే కంపెనీవారి స్టేషనెరీ, ప్రింటింగ్ ఇంకు, సెంట్లు, హేరాయిల్సు, ఎసెన్సులు వగయిరా, పేటెంటుమందులు, మరియు పైకంపెనీలో తయారగు స్వదేశీ రబ్బరు పరికరములు, హార్డువేర్ సామానులు, పారిశ్రామిక పరికరములు, కార్ బ్యాటరీలు, హోస్ పైపులు వగయిరా, అమ్ముటకు ఆంధ్రజిల్లాలు, వైజాగాలోను, హోల్ సేల్ వ్యాపారస్థులు, స్టాకిస్టులు కావలెను.
వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయుడు.
S. L. NARASIMHA RAO,
20/134, Besant Road, Governorpet, Bezwada.

విటమిన్-డి, లోహము సమృద్ధిగా కలవు
అవుపాలలోకన్న, స్కాట్లో ముఖ్యమయిన విటమిన్-'డి' లోహము క్రమీనం మూడురెట్లధికముగా వున్నవి. వీనిలో యీ రెండు నమపాళ్లలో కలిపినవి. ఇది ఉష్ణదేశపు శిశువులకు శ్రేష్ఠమయిన ఆహారము.
SUNSHINE Glaxo
మంచి వర్తకులందరివద్ద సన్‌షైన్ గ్లాక్సో దొరకును.

దేవమూనికాదివేమ్యము
లోమాబ్రోకసిందూరము
సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భజంగరావైద్యశాల,
వాడపల్లి పూర్వ గోదావరి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.